

## సీతమ్మ సాగర్‌ను సందర్శించిన మల్టీజోన్ ఐజిపి

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 23, జులై 2023 16 పేజీలు





2 లో..

# 17 రోజుల సమ్మెకు.. బ్రేక్!

### కలెక్టర్ ప్రకటనతో సందిగ్ధంలో పడ్డ కార్మిక సంఘాలు

మానవత్వంతో సమ్మెలో భాగంగానే విధులు నిర్వహిస్తున్నామంటున్న పారిశుద్ధ్య కార్మికులు


ఎట్టకేలకు కంపు భారీ నుండి భద్రాద్రి ప్రజలకు విముక్తి

భారీ స్థాయిలో వ్యర్థాల తరలింపు

ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

భద్రాద్రి పారిశుద్ధ్య కార్మికుల నిర్ణయం జిల్లా వ్యాప్తంగా సమ్మెపై ప్రభావం చూపునుందా ..?

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఒకవైపు వరదలతోను, మరోవైపు భారీ వర్షాలతోను ఏ నిమిషం ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితి కొనసాగుతుండగా దీనికి తోడు గత 17 రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు జీవో నెంబర్ 60 అమలు చేస్తూ జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలి అనే అనేక డిమాండ్‌లతో సమ్మె చేస్తున్నారు. దీనితో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా వ్యర్థాలు పేరుకుపోయి. డ్రైనేజీలు మురికి నీటితో నిండిపోయి అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం పట్టణం డంప్‌యార్డ్‌ను తలపిస్తూ దుర్వాసనలతో దోమల స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటువంటి తరుణంలో పట్టణంలో కురిసిన భారీ వర్షపునీరు గోదావరి కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌ల వద్దకు చేరుకుని చుట్టుపక్క కాలనీలను, శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవ స్థానంకు పడమర ప్రాంతం మొత్తం



# గోదారమ్మ.. దోబూచులాట



నేటి ఉదయానికి మరో సారి ప్రమాద ఘటింకలు మోగించనున్న నేపథ్యంలో ప్రత్యేక అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన మంత్రి పువ్వాడ అజయ్

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి గత నాలుగు రోజుల నుండి దోబూచులాట ఆడుతుంది. గత బుధవారం నుండి వరద ఉధృతి ప్రారంభం అయ్యి గురువారం రాత్రి 10 గంటలకు 44.3 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహించింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి హుటాహుటిన జిల్లా ప్రజాప్రతినిధులను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎటువంటి విపత్తును అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 44.3 అడుగుల నుండి క్రమక్రమంగా నెమ్మదిగా భద్రాచలం వద్ద గోదావరి తగ్గుతూ శనివారం ఉదయం 9 గంటలకు 39.4 అడుగులకు చేరుకుంది. అయితే గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు ఎడతెరుపు లేని వర్షాలు కురవడంతో ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి.



2వ పేజీలో...

# జూలూరుపాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- మూడు లారీలు, ఒక అశోక్ లేల్యాండ్ వాహనం ఢీ
- భారీగా ఎగిసిపడిన మంటలు



16లో..

## ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు ఇవ్వడం మా కర్తవ్యం

-సెప్టెంబర్ 23 వరకు ప్రతిరోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



16లో..

## ఓటింగ్ సంచార ప్రదర్శన రథాన్ని ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్

# 17 రోజుల సమ్మెకు బ్రేక్ ..!





(మొదటి పేజీ తరువాయి..)

జలమయం కావడంతో ప్రజలు భారీ స్థాయిలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. ఇట్టి పరిస్థితులను నిశితంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల శుక్రవారం సంఘటనకు గల కారణాలను వెలుబుచ్చుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చేసిన ప్రకటనపై గత 17 రోజుల నుండి సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వారికి మద్దతు పలుకుతున్న కార్మిక సంఘాలు ఒక్కసారిగా సమాలోచనలో పడ్డారు. దీని ఫలితంగా శనివారం ఉదయం నుండి సమ్మె చేస్తున్న కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులలోకి చేరి భద్రాచలం పట్టణంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తూ మురికినీటి కాలువలను శుభ్రం చేస్తున్నారు. అంతేకాకుండా జిల్లా నుండి వచ్చిన ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, బ్లీచింగ్ స్ప్రేయింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ భద్రాచలం ప్రజలకు దుర్వాసన, దోమల వలన కలిగే వ్యాధుల భారీ నుండి విముక్తి కలిగించారు.


**–స్వయాన కలెక్టర్ ప్రకటనతో సందిగ్ధంలో పడ్డ కార్మిక సంఘాలు**

గురువారం నాడు భద్రాచలం గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. మొదటి ప్రమాద హెచ్చరికకే భద్రాచలం కరకట్ట వెమ్మటి ఉన్న విస్తా కాంప్లెక్స్, శ్రీసీతారామచంద్రస్వామి వారి అన్నదాన సత్రం, శ్రీస్వామి వారి మెట్ల మార్గం వంటి ప్రదేశాలు నీట మునిగి జలమయం కావడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అసలు ఈ సంఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంచలనాత్మకమైన ప్రకటన చేశారు. వివరాలలోకి వెళితే .. అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు అధిక మొత్తంలో వర్షపునీరు పట్టణంలో పేరుకుపోయిన వ్యర్థాలతో మురికి కాలువల గుండా ప్రవేశించి భారీ స్థాయిలో గోదావరి కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌ల వద్దకు చేరుకున్నది. దీనితో వర్షపు నీరు ఇటు మోటార్‌ల ద్వారా కానీ, అటు గోదావరిలోకి లాకుల ద్వారా కానీ తొలగించడానికి అవకాశం లేకుండా చెత్త పేరుకుపోయిందని ఈ విధంగా మురికి నీరు స్థంభించిపోయి జలమయం కావడానికి పారిశుద్ధ్య కార్మికులే కారణమని ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో ఉన్నారని, బయట నుండి రోజువారీ కూలీల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడానికి ప్రయత్నించినా స్థానిక అధికారులను అడ్డుకుంటూ రోజువారీ కూలీలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికుల ప్రవర్తన సరైంది కాదని, పద్దతి మార్చుకోవాలని, లేదంటే ప్రజల నుండి, అధికారుల నుండి తీవ్ర స్థాయిలో ఒత్తిడిలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరం అయితే రోజువారీ కూలీలను కానీ,అధికారులను కానీ అడ్డుకుని పారిశుద్ధ్య కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. స్వయాన జిల్లా కలెక్టర్‌నే ఇటువంటి ప్రకటన చేయడంతో ఇటు కార్మిక సంఘాలు, అటు పారిశుద్ధ్య కార్మికులు సందిగ్ధంలో పడి ఇన్ని రోజులుగా కొనసాగుతున్న సమ్మెకు ప్రజల మద్దతు కోల్పోయే ప్రమాదం ఉందని గ్రహించి సమ్మెలో కొనసాగుతున్నామని తెలియజేయడానికి నల్లబ్యాడ్జీలు ధరించి యధావిధిగా శనివారం ఉదయం నుండి విధులు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.

**–భద్రాద్రి పారిశుద్ధ్య కార్మికుల నిర్ణయం జిల్లా వ్యాప్తంగా సమ్మెపై ప్రభావం చూపునుందా ..?**

భద్రాచలంలో సంబవించిన వరదలను దృష్టిలో పెట్టుకుని మానవత్వంతో పెద్ద మనస్సు చేసుకుని తమ డిమాండ్‌లను సైతం పక్కన పెట్టి 17 రోజులుగా చేస్తున్న సమ్మెను ప్రక్కన పెట్టి నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నుండి పారిశుద్ధ్య కార్యక్రమ పనులలో నిమగ్నమైన సుమారు 170 మంది కార్మికుల నిర్ణయాన్ని పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారు. అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం నిన్న, మొన్నటి వరకు ఆగ్రహావేశాలు వ్యక్తం చేసినా ఒక్కసారిగా శనివారం వారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వరదల వంటి విపత్కర పరిస్థితుల నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడి ప్రజలు రోగాన భారిన పడకుండా కాపాడిన పారిశుద్ధ్య కార్మికులకు తమ సొంత కార్మిక సంఘాల నుండి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కతాటిపై సమ్మెకు దిగిన పారిశుద్ధ్య కార్మికుల హక్కులను కాలరాసారని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. మరికొన్ని మండలాలలో స్థానిక అధికారులు విధులలో పాల్గొనకపోతే కేసులు నమోదు చేస్తామని, భద్రాచలంలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమించగా మీరేందుకు విధుల్లోకి రావడం లేదని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అనేక పంచాయతీల నుండి పారిశుద్ధ్య కార్మికులు కార్మిక సంఘం నాయకులకు ఫోన్ చేసి వీటిపై నిలదీస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా భద్రాచలం పారిశుద్ధ్య కార్మికుల నిర్ణయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఇటు కార్మిక సంఘాల్లోను, అటు గత రెండు వారాల నుండి సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మెపైన ప్రబావం చూపుతుందన్నది వాస్తవం.

# జూలూరుపాడులో ఘోర రోడ్డు ప్రమాదం



**జూలూరుపాడు, జూలై 22 – ప్రభాతవార్త:** మండల కేంద్రం సమీపంలో ఖమ్మం – కొత్తగూడెం ప్రధాన రహదారిపై జూలూరుపాడులో శుక్రవారం అర్ధరాత్రి భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ముందుగా కొత్తగూడెం వైపు వెళ్తున్న లారీ రోడ్డుపై మద్యం సేవించిన కొందరు కారు ఆపి ఉంచడంతో లారీ ఆపి కారు దగ్గరకు డ్రైవర్ వెళ్తుండగా లారీకి వెనుక వైపు నుంచి పాలు రవాణా చేసే అశోక్ లేల్యాండ్ వాహనం ఢీ కొట్టింది. దీంతో వాహనంలో ఇరుక్కున డ్రైవర్‌ను బయటకు తీయడానికి లారీ డ్రైవర్‌తో పాటు రోడ్డుమీద కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్తున్న మరొక పాత ఇనుము రవాణా చేసే లారీ డ్రైవర్ వాహనం ఆపి గాయాలైన డ్రైవర్‌ను బయటికి తీసి ఆస్పత్రికి తరలిస్తుండగా వెను వెంటనే పాత ఇనుము రవాణా చేసే లారీని యాష్ ట్యాంకర్ వెనుక నుంచి వచ్చి బలంగా ఢీ కొట్టింది. పాత ఇనుము లారీ డీజిల్ ట్యాంకర్ పగిలి వెంటనే



మంటలు వ్యాపించగా లారీ పూర్తిగా దగ్ధం అయింది. మంటలు భారీగా ఎగిసి పడటంతో యాష్ ట్యాంకర్‌కు కూడా అంటుకొని అది కూడా దగ్ధమైంది. రోడ్డుకు అడ్డుగా పడిన లారీలు మంటల్లో కాలిపోతు రోడ్డు అంతటా బీతావాహన పరిస్థితి నెలకొంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో స్థానికులు పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులు ఓటు హక్కు లేకుండా ఉండొద్దు

**భువనగిరి ప్రభాతవార్త:**

ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ ఆఫీసర్ల పాత్ర కీలకమని, ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని జిల్లా కలెక్టర్ పమేలా స్పత్పతి అన్నారు. శనివారం భువనగిరి మండలానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ అధికారుల పాత్ర చాలా కీలకమని, బూత్ లెవల్‌న ఆఫీసర్లు 6,7,8 ఫారములపై,బిఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందాలని అన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని, వంద శాతం ఓటరు నమోదు చేయాలని, డూప్లికేట్ ఓటర్లు ఉండొద్దని, క్రాస్ చెక్ చేసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వేలో ఫారమన 6,7,8లలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, స్వరణలు, నియోజకవర్గ మార్పులపై పరిశీలించి ఓటరు వివరాలు యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని, ఇంటి నెంబర్లు సరిగా వేయాలని, 18 సంవత్సరాలు నిండిన వారి వివరాలను తప్పనిసరిగా అడగాలని, తొలగించిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధ్రువీకరించుకోవాలని, ఒకే ఇంట్లో ఆరు కన్నా అధికంగా ఉన్న ఓట్ల వివరాలు ధ్రువీకరించుకోవాలని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్స్ నేషనల్ ఓటర్ సర్వీసు పోర్టల్ వివరాలను కూడా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు రిజిష్టర్ సరిగా నిర్వహించాలని, 1 నుండి 9 వరకు ఉండే స్టేట్మెంట్లు సరిగా పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించి నమోదు చేయాలని, దివ్యాంగ ఓటర్లకు, వృద్ధులకు ర్యాంపులు ఉండేలా చూడాలని, రెండవ విడుత ప్రత్యేక ఓటరు స్వరణ జాబితా కార్యక్రమాన్ని పకడ్బందీగా రూపొందించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ కే.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో వైద్యరంగ అభివృద్ధికై మంత్రి జగదీష్ రెడ్డికి చొరవ

**సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు వైద్య కళాశాల ఏర్పాటుతోపాటు ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించడానికై ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు జిల్లా స్థానిక నిధులను ఎక్కువ మొత్తంలో వెచ్చిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి జగదీశ్ రెడ్డి అభినందనీయులని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ అన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు అమలవు తున్న తీరు సమీక్షించడానికి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు జరుగుతున్న తీరును ఆయనకు వివరించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాటిలో పాల్గొన అనంతరం సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవడానికి పలు సూచనలు చేయడం జరిగింది. వర్షాలు పడుతున్న ఈ కాలంలో ఈగలు, దోమలు తదితర కీటకాలతో సంక్రమిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధుల పట్ల ఆరోగ్య విద్యను అందిస్తూ, తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల పట్ల ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేయవలసిందిగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇట్టి వ్యాధుల విషయంలో ప్రజలందరూ మరియు సర్పంచులు తదితర ప్రజా ప్రతినిధులు అందరూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన పారితోషకాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారికి రావాల్సిన అన్ని రకాల నగదు వారికి ఇప్పించడంలో అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. బోదకాలు వ్యాధిగ్రస్తులందరికీ పరిశుభ్రత కిట్స్ అందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజారోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు, పట్టణ దవాఖా నాలను ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఖిఆరోగ్య తెలంగాణఖి లక్ష్యసాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మరియు జిల్లా అధ్యక్షులు భూతరాజు సైదులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గౌరవ ఎడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వారి సమస్యలను డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కర్పూరపు హర్షవర్ధన్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ సాహితీ, డ్జాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, ప్రోగ్రాం కోఆ ర్డినేటర్ షాబుద్దీన్, భాస్కర్ రాజు, వాంకుడోత్ వెంకన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## అర్హులైన వారు రైతు బీమాకోసం దరఖాస్తు చేసుకోండి



**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

రైతు భీమా దరఖాస్తులను కామేపల్లి ఏవో బి.తారాదేవి శనివారం స్వీకరించారు.అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భీమా పథకానికి 18 జూన్ 2023 నాటికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చి 18 నుంచి 59సంవత్సరాల వయస్సు కలిగిన రైతులందరూ కూడా రైతుభీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి రైతుభీమా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్కె మున్ని, బి.మహేష్,బి.జగదీశ్వర్, పి.వేదిత, కే.ప్రతిభ, జి.ఉష, రైతులు గంగారపు లక్ష్మీనారాయణ, గడిపర్తి శ్రీనివాస్, మోత్కూరి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అలుపెరగని పోరాటం

**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**



గత 20సంవత్సరాల పైబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఇతర రంగాలకు చెందిన ఉద్యోగులకు కొత్త ఫించన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అలుపెరగిని పోరాటాలు నిర్వహిస్తు న్నట్లు టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి స్పష్టం చేశారు.కామేపల్లి మండలం ఊట్కూరులో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.1 జనవరి 2004వ తేదీ తర్వాత నియమితులైన ఉద్యోగులకు కూడా పాత పింఛన్ విధానాన్ని తీసుకొచ్చేందుకు సర్కారుపై ఒత్తిడిని పెంచుతున్నట్లు తెలిపారు.పాత పించన్ విధానాన్ని పునరుద్దరించడం కోసం ఐక్యవేదిక రూపుదిద్దుకుందని దాని పేరే జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అన్నారు.కొత్త పించన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నటు తెలిపారు.ఈ మేరకు వచ్చే నెల 10న దేశ రాజధాని న్యూఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజధానిలో రాష్ట్ర స్దాయిలో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సులో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధ్యాపకులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, మండల అధ్యక్ష కార్యదర్శులు జి.విద్యాసాగర్, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం మహిళ బిక్షాటన

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై22, ప్రభాతవార్త**



తనకు న్యాయం చేయాలంటూ ఓ మహిళ జిల్లాకేంద్రంలో బిక్షాటన చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితురాలు బాడిష లక్ష్మి అంబెద్కర్ సెంటర్లో విలేఖరులతో మాట్లాడు తూ.. గార్లమండల కేంద్రంలో తన కున్న ఇంటి స్థలాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయుడైన మంగిలాల్ కొందరు వ్యక్తులతో కలసి ఆక్రమించా డన్నారు. ఎదురు తిరిగినందుకు తనపై దాడి చేశారని ఆరోపించింది. 2004లో కురేవెళ్ల రాజగోపాల్కు చెందిన 5-34 నెంబరు గల ఇంటితోపాటు 474గజాల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసి తన భర్తతో కలసి కుల వృత్తి అయిన కుండలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం మే నెలలో అజ్మీర మంగిలాల్ తన అనుచ రులతో కలసి తప్పుడు పత్రాలు సృష్టించి తన పేరు మీద ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని నూతన గృహన్ని నిర్మించుకున్నాడన్నారు. ఆ సమయంలో ఆపడానికి వెళ్లిన తనను తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. సదరు వ్యక్తులపై డిజిపి, జిల్లా ఎస్పికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు గాని తనకు ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు. అనేకసార్లు గార్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారనని అయినా న్యాయం జరుగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## కేజీబీవీని సందర్శించిన ఎంపీపీ సామినేని



**ముదిగొండ, జూలై 22, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ.... రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సిలబస్ ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన మధ్యాహ్న భోజనం, స్నాక్స్, తదితర విషయాలపై విద్యార్థులను ఆరా తీశారు. 100 శాతం ఫలితాలు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల బోధన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ఎస్వో ఇందిరా గ్రామ సర్పంచ్ వాకదాని కన్నయ్య, బారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, నానబాల కిరణ్బాబు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మోరం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను వేరుకుళ్ళు తెగులు ఆశించకుండా చర్యలను చేపట్టండి



**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

భారీ వర్షాలు కురిసినందున అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉందని ఏవో బి.తారాదేవి అన్నారు.కామేపల్లి మండలం పొన్నెకల్లు, కొండాయిగూడెం రెవిన్యూ పరిధిలో క్షేత్ర పర్యటనలో భాగంగా పత్తి పంటలను,మిరప నారు మడులను శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్దితులకు అనుగుణంగా పలు సూచనలు చేశారు.

పత్తి:భారీ వర్సాలు కురిసిన నేలల్లో అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉందని దాని నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1గ్రాము కార్బెండజిమ్ లీటరు నీటిలో కలిపి ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాతుల చుట్టూ నేలపై పోయాలి.పత్తి పంటలో వేసిన 20,40,60,80 రోజులలో 25కిలోల యూరియా, 10నాలుగుసార్లు మొక్కకు అందించాలిపై పాటుగా డీఏపీ లేదా కాంప్లెక్స్ లాంటి ఎరువులను వాడకూడదని రైతులకు సూచించనైనది.

మిరప:మిరప నారును జూలై మొదటి వారం నుంచి ఆగస్టు 2వ వారం వరకు పోసుకోవచ్చును.నారుమడిలో నీరు నిల్వ ఉండకుండా చేయాలి.మిరపలో విత్తిన వెంటనే 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5గ్రాములు రెడోమిల్ ఎంజడ్ లీటరు నీటికి కలిపి పూర్తిగా తడిచే విధంగా పిచికారి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్కె మున్నీ, బి.మహేష్, రైతులు కోయడ తిరుమలి, కృష్ణ, వెంకటేశ్వరరావు, భూక్యా నాయక్, లకావత్ రాములు, లకావత్ శాంతి, లకావత్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్, జూలై22, ప్రభాతవార్త**

మున్సిపాలిటి పరిధిలోని ధర్మన్న కాలనీలో ఉన్న కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్ధినులతో ఎమైనా సమస్యలు ఉన్నాయా ,,. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, భోజనాలు ఎలా ఉన్నాయి, సిబ్బంది సరిగా పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నీటి సౌకర్యం ఎలా ఉందని, ఉపాద్యాయులు సరిగా బోధిస్తున్నారా అని తెలుసుకున్నారు. మౌళిక సదుపాయాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పాఠ్యపుస్తకాలు అందాయా లేదా అని అడిగారు. ఇంకా ఏమైనా వసతులు కావాలా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత కొన్నిరోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున సీజ నల్ వ్యాదుల బారిన పడకుండా శుద్ధిచేసిన నీటిని మాత్రమే త్రాగా లన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచిం చారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యును సంప్రదించాల న్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్రెడ్డి, వైస్చైర్మన్ ఎండి.ఫరీద్, ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి

**మధిర,జూలై22ప్రభాతవార్త**



కుటుంబకలహాల నేపథ్యంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని వ్యక్తి బలవర్మణానికి పాల్పడిన సంఘటన శనివారం మధిర పట్టణంలోని బంజారాకాలనీలో చోటుచేసుకుంది. మృతుడు సంపసాల నరేష్(34) అనే వ్యక్తి ప్రేమవివాహం చేసుకుని భార్యా పిల్లలతో కలిసి పట్టణంలో మెడికల్షాప్ను నిర్వహించు కుంటూ జీవిస్తున్నాడు. కుటుంబ, వ్యాపార అవసరాలకు తీసుకున్న అప్పులతో పాటు కుటుంబంలో నెలకొన్న చిన్నచిన్న వివాదాలతో మానసికంగా ఇబ్బందులు పడుతున్న మృతుడు నరేష్ శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. విషయాన్ని గుర్తించిన భార్య స్థానికులు ఇతన్ని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విషయాన్ని తెలుసుకున్న పట్టణ ఎస్హెచ్ఓ ట్రైనీ ఐపిఎస్ అవినాష్కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం మధిర సిహెచ్సికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**కల్లూరు, జులై 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన గూడ రాయప్ప (80) స్వగృహంలో శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆయన కొన్ని సంవత్సరాలుగా ఆరు సంవత్సరాల ఉపదేశిగా పనిచేస్తూ విరమణ పొందారు. టిడిపి క్రియాశీలక కార్యకర్తగా, నాయకునిగా స్వర్గీయ గొర్రెపాటి రాధయ్య అనుచరుడుగా, చెన్నూరు గ్రామపంచాయితీ గుమస్తాగా ఉంటూ, పలు రంగాలలో సేవలందించిన వ్యక్తి. ఆయనకు ఒక కుమార్తె ఉంది. ఆర్సిఎం చర్చిలో ఉపదేశిగా 30 సంవతకసరాలు సేవలు అందించి సూపర్ టాపర్ ఉపదేశిగా పేరు తెచ్చుకున్నారు. గ్రామపంచాయితీలో సేవలందించడంతో పాటు టిడిపిలో క్రియాశీలక పదవి క్రైస్తవ ఉత్తమ ఉపదేశిగా పేరు తెచ్చుకున్నారు. కల్లూరు, కుర్నవల్లి, వెంకటాపురం, చెన్నూర తదితర గ్రామాలలో సేవలందిస్తూ పలువురి మన్ననలను పొందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ శనివారం చెన్నూరులో మత గురువులు జోజిబాబు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## పొంగులేటికి తేనేటి విందు



**వైరా,జులై22,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాఇటీ పరిధిలోని గాంధినగర్కు చెందిన సయ్యద్ అన్వర్ మర్యాదపూర్వకంగా శుక్రవారం మాజీ ఎంపి రాష్ట్ర ఎన్నికల కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తన స్వగృహానికి ఆహ్వానించారు. ముందుగా పొంగులేటి అన్వర్ను కాంగ్రేస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులు మనవని, మీకు నేనున్నాను రాజకీయంగా, అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయబాయి, తెలంగాణ మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, చింతనిప్పు సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**-లక్ష్మీనగరం గ్రామంలో రాస్తారోకో**

**నిర్వహించిన వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బీజేపీ ప్రభుత్వం ఉన్న మణిపూర్ రాష్ట్రంలో కంగు కోక్పీ జిల్లా బిఫైనోమ్ గ్రామంలో మతోన్మాద ముసుగులో గిరిజన తెగలకు చెందిన మహిళలపై సామూహిక దాడి చేసి యావత్ ప్రపంచం సిగ్గుతో తలదించుకునేలా వివస్త్రలను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. మణిపూర్‌లో అరాచకాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, టిడిపి మండల అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, సీపీఐ నాయకులు అన్నెం రామిరెడ్డి, తాటిపూడి రమేష్, ప్రజాపంథ నాయకుడు సాయన్న, మహిళా నాయకులు వాగే రాజేశ్వరి, పొడియం వెంకటరమణ, తెల్లం హరికృష్ణ, సున్నం వీరభద్రం, జిలకర్ర గంగరాజు కారం గోపాల్, పూనెం రాజు, తెల్లం రాజు, గజేంద్ర, గంగిటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నోముల రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామశివారులో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సీపీఐ పార్టీ నాయకులు శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ముందుకు తీసుకువెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పనికి తగ్గ వేతనం, కార్మికుల భద్రతను ప్రభుత్వం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, కారం నర్సింహారావు, మడకం ముత్తయ్య, రాజు, రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటనలో నిందితులను శిక్షించాలి

**-సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి**

**అన్నవరపు కనకయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అతికిరాతకంగా అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ మండల కమిటీ సమావేశం ములకపాడులోని యలమంచి సీతారామయ్యభవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి కన్నవరపు కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. మణిపూర్ ఘటనపై ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సీపీయం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లు ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మణిపూర్‌లోని ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దుండగుల చేతిలో పెట్టిందనడానికి నిదర్శనమే మహిళల అర్ధనగ్న ఊరేగింపు అత్యాచార ఘటనలు జరిగాయని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. మణిపూర్ ఘటనకు బాధ్యులను దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడానికి మహిళలపైన దాడులు జరగకుండా అత్యధిక ప్రాధాన్యతను ప్రభుత్వాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్‌లో అవాంఛనీయ సంఘటనలు జరుగుతుంటే ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీ అభివృద్ధి చెందేలా నాయకులు, కార్యకర్తలు, పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చిందంటే ఇది సీపీయం పార్టీ పోరాట ఫలితమేనని ఆయన అన్నారు. ఇంకా మిగిలిపోయిన రైతులకు పోడు పట్టాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు నవరపు సత్యనారాయణ, మర్మం చంద్రయ్య, కొండా శ్రీధర్, జీ.రమేష్, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్‌బాబు, మర్మం సమ్మక్క, బత్తుల వెంకటేశ్వర్లు, యాసా నరేష్, నిమ్మల మధు, బొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో జరుగుతున్నటువంటి మారణహోమంపై శాంతియుత ర్యాలీ




బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ సిహెచ్ జాన్సన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణ హోమం స్త్రీలపై చేసిన నగ్న ప్రదర్శనలు ఆపై అత్యాచారాలు, ఆపై హత్యలను ముక్తకంఠంతో ఖండించారు. ఈ నేరాలు చేసిన దోషులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని మణిపూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి సామరస్యాలు యధావిధిగా పునరుద్ధరించబడాలని, అందుకొరకై ప్రభుత్వాలు స్పందించి శాంతి కొరకు పాటుపడాలని శాంతియుత ర్యాలీ చేపట్టారు. ప్రెసిడెంట్ జాన్సన్, జాయింట్ సెక్రెటరీ జాన్ మార్క్, ట్రెజరర్ టీవీ ఆర్ మోజీ, పాస్టర్ రాఘవులు, వి.వేణుకుమార్ పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధతతో పనిచేస్తా

**-ఏనాడు పార్టీకి నష్టం కలిగించలేదు**

**-పార్టీలోని వ్యక్తులు విధానాలు నచ్చకనే బయటకు వచ్చా**

**-తప్పుడు ఆరోపణలు మానుకోవాలి**

**-చీమలమర్రి మురళీకృష్ణ**

చర్ల ప్రభాతవార్త:



నా ఇరవై రెండేళ్ల రాజకీయ చరిత్రలో నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధతతో పనిచేసానే తప్పా ఏనాడు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాటుపడలేదని సిపిఎం పార్టీ మాజీ డివిజన్ నాయకుడు చీమలమర్రి మురళీ కృష్ణ అన్నారు. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేశారు. మొదట డివైఎఫ్ఐ మండల కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి బాధ్యతాయుతంగా పనిచేసానని తన పని విధానాన్ని గుర్తించి మండల కమిటీలో ఆనాడు స్థానం కల్పించారని తర్వాత మండల కార్యదర్శిగా రెండేళ్ళ పని చేసి పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డానని ఆనాడు దివంగత ఎంఎల్‌ఏ సున్నం రాజయ్య రెండు సార్లు ఎంఎల్ఏగా గెలుపొందడంలో తన పాత్ర ముఖ్య భూమిక పోషించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. సిపిఎం పార్టీలో మురళీ ఎలా పనిచేసాడు, ఆయన వ్యక్తిగతం ఏమిటి అనేది ఇప్పటి నాయకులకు మండల ప్రజలకు తెలియంది కాదన్నారు. తానేదో పార్టీ మారుతున్నానని వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని మోసం చేసి పార్టీ విడుతున్నానని సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ పార్టీ జిల్లా నాయకుల ఆదేశాల మేరకు పత్రికా ప్రకటన ఇవ్వడం ఆహ్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ జిల్లా డివిజన్ మండల నాయకులు సిపిఎం పార్టీకి చీమలమర్రి మురళీ ఏవిధంగా నష్టం చేసాడు, ఏం మోసం చేసాడు అనే దానిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సిద్ధాంత పరంగా సిపిఎం పార్టీ విధానాలు మంచివే కాని పార్టీలోని వ్యక్తులు సిద్ధాంతాలు పక్కన బెట్టి స్వప్రయోజనాల కోసం పార్టీని తాకట్టు పెడుతున్నారని, అయిన ఇన్నాళ్లు బయటకు రాలేదని కాని తనను నమ్ముకున్న నా అనుచరగణం కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ మారాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అసలు రాజకీయాలకే స్వస్తి చెప్పాలని అనుకున్న, నా అనుచరులు, కార్యకర్తలు అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీలో ఆగస్టు 10న చర్లలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎలఏ పొడెం వీరయ్య, డాక్టర్ వెంకటరావు, తుళ్లూరి బ్రహ్మయ్య సమక్షంలో జాయిన్ అవ్వడం జరుగుతుందని పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నాని అన్నారు.

# మత్తడి పోస్తున్న వేళ...ఆనంద హేల

*గూడూరు, జూలై 22, ప్రభాతవార్త*

చెరువులు, కుంటలతో పాటు ఇతర నీటి వనరులు జల కళ సంతరించుకున్న వేళ రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో రుతుపవనాలు ఆలస్యమై వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ సంవత్సరం కాలం అవుతుందో లేదోనన్న వేదనను కూడా వెలిబుచ్చారు. వర్షాల కోసం పలు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు, గ్రామ దేవతలకు జలాభిషేకాలు, భజన కోలాటాలు, ఉయ్యాల పాటలతో వరుణ దేవుడిని వేడుకున్నారు. బావులు, బోర్ల కింద సాగు చేసే రైతులు కొంతమేర పంటల సాగుకు శ్రీకారం చుట్టినప్పటికీ ఎక్కువ శాతం రైతులు వర్షాల కొరకు ఎదురు చూపులు చూసారు. దుక్కులు దున్నుకొని సిద్ధంగా ఉంచుకొని నారు మడులు వేసుకోవడానికి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి తరుణంలో వరుణుడు కరుణించి వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని పెద్ద చెరువులు



మినహా మిగతా చెరువులు, కుంటలు అలుగులు పోసాయి. మండలంలో మూడు రోజుల క్రితం అత్యధికంగా 13 సెం.మీ. వర్షపాతం నమోదు కావడం గమనార్హం. కొంత ఆలస్యంగానైనా వర్షాలు కురిసి చెరువులు అలుగులు పోస్తుండడంతో రైతులు ఉత్సాహంగా తమ వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. వరినాట్లకు శ్రీకారం చుట్టారు. మండలంలోని భూపతిపేట రాళ్ల చెరువు శుక్రవారం రాత్రి నుండి మత్తడి పోస్తుండగా శనివారం ఉదయం నాట్లు వేసేందుకు వెళుతున్న కూలీలు ఆనందంగా చెరువు మత్తడిని దాటుతున్న దృశ్యం ఆకట్టుకుంది.

## నిరుద్యోగం ఉపాధి సమస్యలపై రానున్న రోజుల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించాలి

**- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి**

*నల్లగొండటౌన్ జూలై 22 ప్రభాతవార్త*

పెరుగుతున్న ధరలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నిరుద్యోగం, ఉపాధి సమస్యలపై అవగాహన కోసం రానున్న రోజుల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణ కమిటి సమావేశం కుంభం లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు భద్రత కరువైందన్నారు. రోజు ఏదో ఒక మూల దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుండి జరగబోయే ఐద్వా సర్వేలకు నల్లగొండ పట్టణంలోని మహిళలంతా సహకరించాలని కోరారు. పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, పొదుపు సంఘాల మహిళలు చనిపోతే వారు తీసుకున్న లోన్ మాఫీ చేయాలని, అభయహస్తం మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేల




అనంతరం జీవుజాతాలు, ఎంపిడివో ఆఫీస్ ముందు ధర్నాలు, వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భేటీ బచావో భేటీ పడావో అనే నినాదం మహిళల పట్ల చెప్పుకోవడానికి మాత్రమే ఆచరణలో లేదని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు తగ్గకపోతే ఐద్వా క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటి సభ్యులు బొల్లేపల్లి మంజుల, ప్రసన్న, సుప్రత్, ఉన్నీసా, పుష్పలత పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో పంచాయతీ కార్మికుల నిరసన

**కట్టంగూర్ సంతలో బిక్షాటన**

**- మద్దతు పలికిన మేడి ప్రియదర్శిని**

*కట్టంగూర్, జూలై 22 ప్రభాతవార్త*

గత 17రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం దీక్షలను కొనసాగిస్తున్న పంచాయతీ కార్మికులు శనివారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట దీక్ష చేసి డప్పుచప్పుళ్లతో ర్యాలీ గా బయలుదేరి బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల దీక్షలకు బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని పాల్గొని వారికి మద్దతుగా దీక్షలో కూర్చొని వారితో కలిసి బిక్షాటన చేపట్టారు. ఎంపిడిఓ కార్యాయం నుంచి ర్యాలీగా బయలుదేరి శనివారం సంత కావడంతో సంతలో కూడా బిక్షాటన చేపట్టారు. ఈసందర్భంగా బిఎస్‌పి నేత మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ గత 17రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని,చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఎన్నోఏండ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్దీకరించకుండా, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అయినా గ్రామపంచాయతీ కార్మికులకు 19500 వేల జీతం ఇస్తూ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని,మల్టీవర్కస్‌వర్కర్స్ అనే పదాన్ని తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామపంచాయతీ లకు వ్యతిరేకంగా ఉన్న 50జిఓను ఎత్తివేయాలని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం




పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు. లేనిఎడల బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య, కట్టంగూర్ మండల కోశాధికారి ఏరు వెంకన్న, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు పొన్న అంజయ్య,మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య, కానుగు వెంకన్న,ఏకుల యాదమ్మ, కాసర్ల స్వప్నారెడ్డి, పున్నంరాజు వెంకన్న, నర్సింగ్ శ్రీను, గూడుగుండ్ల వెంకటయ్య, బండారి యాదయ్య, మేడి మైసయ్య,మేడి శంకర్, పల్లె జానయ్య, మేడి అంజమ్మ, ఊట్కూరి సైదులు, చిలుముల వెంకన్న,బండారి దుర్గమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ, వినోద, మైసయ్య,ఊట్కూరు సైదులు, చిలుముల వెంకన్న, పాలడుగు బాలు, చిలుముల రవి, మైసం రత్నం తదితరులు పాల్గొన్నారు.

# మధిర



## క్రమ శిక్షణకు మారు పేరు నాగేందర్‌రెడ్డి



*చింతకాని, జూలై 22, ప్రభాతవార్త :*

రాజకీయాల్లో కొన్ని సమయాల్లో కొన్ని పార్టీలతో పొత్తులు ఉంటాయని, కమ్యూనిస్టులు సిద్దాంతాలు మర్చిపోయారని చౌకబారు ప్రచారం చేస్తున్నారని ఎలక్షన్లు వేరు.... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పోరాటాలు వేరుగా ఉంటాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం పేర్కొన్నారు. వందనం గ్రామంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి బాల నాగేంద్రర్‌రెడ్డి సంతాపసభలో మాట్లాడుతూ మండలంలోని పార్టీ పక్షాన క్రమశిక్షణ గల నాయకుడిగా నాగేందర్‌రెడ్డి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. గ్రామంలో పార్టీని బలమైన శక్తిగా తయారుచేసి పంచాయితీని గెలిపించారని తెలిపారు. పార్టీ పరంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ సంతాప సభలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి రవీంద్రబాబు, జాగర్లమూడి రంజిత్‌కుమార్, పోటు కళావతి, ఏపూరి లత, తాటి నిర్మల, విజయమ్మ, కూచిపూడి రవి, పగిడిపల్లి ఏసు, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, ఆవుల మంగయ్య, అబ్బూరి మహేష్, అమర్లపూడి వెంకన్న, సర్పంచ్ నక్కనబోయిన సుజీత, నారాపోగు హన్మ, పాతూరు వెంకటి, కొల్లి సీతయ్య, సుంకు కృష్ణారెడ్డి, సతీషన, పదిమల వెంకటనర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, ఆవుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కిషోర్,కొప్పులగోవిందరావు పాల్గొన్నారు.

## వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*చింతకాని, జూలై 22, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీ కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయితీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు అమరలపూడి అప్పారావు, విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన చింతకాని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం గత 17రోజులుగా జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మె చేస్తున్న ప్రభుత్వం "నిమ్మకు నిరేత్తినట్లు" వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణం సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి చివరి నిమిషంలో చీఫ్ సెక్రటరీ లేరని, తర్వాత చర్చిద్దామని కార్మికులను విధుల్లో చేరమని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించి అందుకు సంబందించి జీవోలను విడుదల చేసేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా రాజుకుమార్, మండల గౌరవాధ్యక్షులు తాల్లూరి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు దేశబోయిన కొండలు, శంకర్, రామారావు, వెంకన్న, కమల, తేజ, రాము, సుధాకర్, కొండలు, బుచ్చయ్య, రమేష్, అన్నిన గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుపై శిక్షణ

*డిండి, జూలై 22 ప్రభాతవార్త*

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 2వ ఎస్ఎస్ఆర్ 2023లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు స్థానిక తహశీల్దార్ చంద్రశేఖర్ సమక్షంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నూతన ఓటర్ల నమోదు,ఓటర్ జాబితాలో సవరణలు,తొలగింపులు,అభ్యంతరాలకు సంబంధించిన విషయాలను,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కొరకు నమోదు చేసుకోవాలని దానికి సంబంధించిన ఫారం ల పై మాస్టర్ ట్రైనర్లు గొడుగు శ్రీనివాస్,చాట్ల ఇద్దయ్య,రాజశేఖర్ వివరించారు.




## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె బూచీగా చూపడాన్ని ఖండిస్తున్నాం

*కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:*



వరద ఉధృతి నివారణ, సహాయక చర్యల్లో ప్రభుత్వ అసమర్థతని కప్పి పుచ్చుకునేందుకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె బూచిగా చూపడాన్ని ఖండిస్తున్నామని జిల్లా జేఏసీ చైర్మన్ జేసే రమేష్ అన్నారు. భద్రాచలంలో గోదావరి నివారణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 17 రోజులుగా చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## గెస్టు ఫ్యాకల్టీ లెక్చరర్లనే రెన్యువల్ చేయాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 22 - ప్రభాతవార్త:*



సింగరేణి మహిళా కళాశాలలో పనిచేస్తున్న గెస్టు ఫ్యాకల్టీ లెక్చరర్లని రెగ్యులర్ చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ పా ను కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రం ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా ఉన్న వారినే కొనసాగించాలని, వారిని కాదని కొత్త వారిని నియమించవద్దని అన్నారు. కోటా శివశంకర్, నాయకులు, గెస్టు లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:*



సింగరేని కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఉద్యోగులు, జేవీఆర్ఓసీ సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఏరియా జీఎం శాలెంరాజును కలిసి సమస్యలపై చరినచంచారు. సత్తుపల్లి జేవీఆర్ఓసీ ఉద్యోగుల సమస్యలపై మెమోరాండం ఇచ్చారు. గౌతంపూర్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం, ఫ్లోరింగ్ టైల్స్ పనులు జరుగుతున్న సందర్భంగ ఆపీసీ ఏర్పాటు చేయాలని, ఫాల్ సీలింగ్ పంక్షన్ హాల్‌లో సీలింగ్, ఎల్ఈడీ లైట్లు, డైనింగ్ మాల్‌లో షెడ్లు తదితర పనులు పూర్తి చేయించాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన డీఆర్‌డీవో

*కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:*

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న మధుసూధన్‌రాజును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఆయన అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. 8.7.2019 నుంచి ఆయన జెడ్పీ సీఈవోగా, 25.6.2020 నుంచి డీఆర్‌డీవోగా ఉన్నారు. తనపై నమ్మకంతో అదనపు బాధ్యతలు అప్పగించినందుకు కలెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి

*కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:*




పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లేకపోతే దశల వారీగా ఉద్యమాలు చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... ఎనిమిది నెలలు పెండింగ్‌లో ఉన్న కోడి గుడ్ల బిల్లులు, ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో దశల వారీగా పోరాటాలకు సిద్ధమవుతాయని హెచ్చరించారు. జిల్లాలో 2225 మంది కార్మికులకు రూ.9 కోట్ల బిల్లులు రావాల్సి ఉందని, ఇంత బిల్లు పెండింగ్‌లో ఉండగా ఎలా వంటలు వండి పెడతారని ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు అన్ని పెరిగాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, వెంకట నర్సమ్మ, అరుణ, లక్ష్మీ, సమ్మక్క, క్రాంతి, ఈసం మల్లమ్మ, కుమారి, యామిని, ఈశ్వరమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

## పాతకొత్తగూడెంపై ప్రజాప్రతినిధులు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు: శ్రీనివాస్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 22 - ప్రభాతవార్త:*



ప్రతీసారి పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ వాన గండంలో చిక్కుకుంటోందని, ప్రజా ప్రతినిధులు పాత కొత్తగూడెంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ పేద ప్రజలను ఆదుకోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్సీహెచ్‌పీఎస్ వ్యవస్థాపకుడు బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్సీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో రాంమూర్తి, చీకటి సుధాకర్, చిట్టెమ్మ, కుంపటి నాగరాజు, గుర్రం లక్ష్మీ, మందా లక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్రలో యెర్రా

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 22 - ప్రభాతవార్త:*

జనాభాలో 85 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర 238వ రోజు పెద్దపల్లి నియోజకవర్గంలో ఏలిగేడు మండలంలో జరిగింది. ఈ యాత్రలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొన్నారు. బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించాలనే లక్ష్యంతో ఐపీఎస్ ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా వదిలేసి బహుజనులకు పాలకులను చేయాలనే ఆలోచనతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ యాత్రను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నిరంజన్‌కుమార్, కుమారి, తుమ్మ వంశీలు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పరిశీలన

*కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా గౌతంపూర్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం పనులను ఏజీఎం రఘురాంరెడ్డి, సివిల్ రామకృష్ణ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు శనివారం పరిశీలించారు. హాల్ రెనోవేషన్ పనులను పర్యవేక్షించి మాట్లాడారు. కమ్యూనిటీ హాల్‌లో ఏసీ సౌకర్యంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్ అనీల్, సివిల్ ఇంజనీర్ అచ్యుతరామయ్య, పిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, సుద్దాల నర్సింగం, వై.రవి, చిట్టి సంపత్, రెడ్డి, దుర్గాప్రసాద్‌లు ఉన్నారు.

## మణిపూర్ ఘటనలు బీజేపీ మతోన్మాదానికి పరాకాష్ట

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 22 - ప్రభాతవార్త:*




మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులపై వరుసగా జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాదానికి పరాకాష్ట అని, దీన్ని ప్రతిఘటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలు అన్నారు. ఈనెల 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలకు సంఘీభావ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. శేషగిరిభవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏజే రమేష్, వై.శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం చేయక ఇబ్బందులు

### శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టలేదు.

### నాయకులు,అధికారుల నిర్లక్ష్యంతోనే

### జాప్యం జరిగినట్టు ఆరోపణలు

*నడికూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగు నెలల క్రితం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేసి ఈ వర్షాకాలం వరకు పనులు పూర్తి చేస్తామని చెప్పడంతో ఆ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కాని పనులు మొదలు పెట్టకపోయే సరికి పలు విమర్శలు,ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగు పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా బ్రిడ్జి నిర్మాణం పై ఎమ్మెల్యే మాట తప్పారంటూ శిలాఫలకాలకే పరిమితం అయ్యారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఏ కొంచెం వర్షం పడినా రాకపోకలు బందు కావడం జరుగుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.పరకాల,నడికూడ మండలాల ప్రజలు హన్మకొండ జిల్లాకు వెళ్ళేందుకు ఇది ప్రధానరహదారిగా మారింది.నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిలో రాకపోకలకు ఆంతరాయాలు ఏర్పడడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.హన్మకొండ నుండి వచ్చిన వారికి ఇక్కడ అంతరాయం కలిగి మళ్ళీ చుట్టు తిరిగి వెళ్ళాల్సిన పరిస్తితి ఏర్పడుతుంది.ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదు. నాయకులు,ఆధికారుల నిర్లక్ష్యం మూలానే నిర్మాణ పనులు జాప్యం జరిగినట్టు పలువురి నుండి ఆరోపణలు వినబడుతున్నాయి.శంకుస్థాపన చేసి వదిలేసారని పలువురి నుండి విమర్శలు వినబడుతున్నాయి.ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి బ్రిడ్జి నిర్మాణంపై అధికారులు,నాయకులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## తప్పిపోయిన విద్యార్థి ఆచూకి లభ్యం

కొత్తగూడెం క్రైం, జూలై 22 - ప్రభాతవార్త:

రామవరం ఏకలవ్య హాస్టల్‌లో 7వ తరగతి చదువుకుంటున్న ఇల్లెందు పోలంపల్లికి చెందిన విద్యార్థి ధరావత్ కార్తీక్ శుక్రవారం హాస్టల్ నుంచి తప్పిపోయినట్లు వార్డెన్, సిబ్బంది తెలిపారు. అయితే అతని ఆచూకీ లభ్యం కాలేదని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు గాలించగా కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో దొరికట్లే టూటౌన్ సీఐ రమేష్ తెలిపారు. టూటౌన్ పోలీసులు సదరు విద్యార్థిని గుర్తించి అతని తల్లిదండ్రులు రవీందర్, సరితలకు అప్పగించారు. తప్పిపోయిన కార్తీక్ రైల్వే స్టేషన్‌లో గుర్తించడం జరిగిందని సీఐ చెప్పారు.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్

పాల్వంచ, జూలై 22 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన తుమ్మల రవి ఇటీవల కూలి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు పై నుంచి కిందపడి గూడ తొలగిపోయింది. విషయం తెలుసుకున్న సరపంచ్ గద్దల రమేష్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మందుల నిమిత్తం రూ.3 వేలు ఆర్థిక సాయం చేశారు. అధైర్య పడొద్దని, అండగా నేనుంటానని అన్నారు.

## పాల్వంచ కమిషనర్‌కు సన్మానం

పాల్వంచ, జూలై 22 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన అజ్మీరా స్వామిని పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,తో పాటు పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు కమిషనర్‌ను సన్మానించారు. మున్సిపల్ డీఈ మురళి, ఏఈ రాజేష్, టీపీవో సత్యనారాయణ, కుమ్మరికుంట్ల నాగ, బొందిల రాంబాబు, నవభారత్ ఆనంద్‌లు ఉన్నారు.

## మణిపూర్ ఘటనను ఖండిస్తూ భద్రాచలం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన

**-నేరస్తులను వెంటనే శిక్షించాలి**

**ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గొడవలు రేగి ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన హత్య చేసిన ఘటన అమానుషమని శనివారం భద్రాచలం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బి.వి.రమణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రెస్‌క్లబ్‌లోని సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నేరస్తులను కఠినంగా శిక్షించాలని నినదిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి.వి.రమణారెడ్డి మాట్లాడుతూ .. ఈ దుర్ఘటనను భద్రాచలం ప్రెస్‌క్లబ్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించి నేరస్తులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, క్రాంతి శ్రీనివాస్, సత్యానంద్, నాగేశ్వరరావు, దిలీప్, కిరణ్, క్రిష్ణ, వెంకట్, లక్ష్మీనర్సింహరావు, నర్సయ్య, శ్రీశ్రీ, బాబు, కిరణ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నుండి మురళి బహిష్కరణ

చర్ల ప్రభాతవార్త:




సిపిఎం చర్ల మండల కమిటీ సభ్యుడు చీమలమర్రి మురళి కృష్ణను పార్టీ నుండి బహిష్కరించినట్లు సిపిఎం చర్ల మండల కార్యదర్శి కారం నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. సిపిఎం పార్టీకి మురళికి ఎటువంటి సంబంధం లేదని మండల కమిటీ తెలిపింది. పార్టీ మండల కమిటీ సమావేశం మచ్చా రామారావు అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. పార్టీని మోసం చేసి స్వప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరుతున్న వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. మురళితో పాటు రామకృష్ణ, శిరిపురపు శివ, ఉపసర్పంచ్ కొత్తపల్లి శ్రీనులను కూడా బహిష్కరిస్తున్నట్లు నరేశ్ తెలిపారు. గత కొంతకాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా వాళ్లు ఉంటున్నారని తెలిపారు. అవకాశవాదంతో పార్టీకి నష్టం చేయటంతో పాటు వ్యక్తిగా లాభాలు పొందవచ్చుగాని సమాజానికి ప్రజలకు పార్టీకి ఉపయోగం ఉండదని సిపిఎం పేర్కొంది. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు బొళ్ల వినోద్, బందేల చంటి, పొడుపుగంటి సమ్మక్క, నామణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో వైద్య శిబిరం

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలం సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూరుగుపాడులో శనివారం డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 30 మందికి సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. జ్వరం పీడితుల బాధితులు ఎవరు లేరని, ఐదుగురు చిన్న పిల్లలకి వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని వైద్యురాలు దివ్యనయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒ చింతా సత్యనారాయణ, హెచ్ఈఓ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్లు గాడెమ్మ, ముత్తమ్మ, రాంబాబు, ఆశా కార్యకర్త రాజీ తదితరులు పాల్గొన్నారు.

## సోంపల్లి గ్రామంలో వైద్య శిబిరం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

శనివారం పీహెచ్‌సీ బంజర పరిధిలో గల సోంపల్లి గ్రామం నందు డాక్టర్ ఎం.లక్ష్మీ సహితీ ఆధ్వర్యంలో వైద్యా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరం నందు మొత్తం 58 మందిని పరీక్షించడం జరిగింది. జ్వరపీడితులను పరిశీలించి, పరీక్షించడం జరిగింది. ఆశాలు, ఏఎన్ఎంలతో కలిసి ఇంటింటా జర్వపీడితుల కొరకు సర్వే చేయడం జరిగింది. యాంటీలార్వాల్ కార్యక్రమము చేయడం జరిగింది. ఫ్రైడే డ్రైడే చేయడం జరిగింది. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని చెప్పడం జరిగింది. కాచి చల్లర్చిన నీటిని త్రాగలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.జీతు, హెచ్ఎస్ రమణమూర్తి, ఎం.సత్యావతి, సర్పంచ్ వీరాంజనేయులు, సెక్రటరీ, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## బొడ్డు రామంజి రెడ్డిని పరామర్శించిన ఎంపీ మాలోత్ కవిత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మీపుర గ్రామానికి చెందిన బొడ్డు రామాంజి రెడ్డి మే 11వ తేదీన ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి కింద పడి గాయాలపాలవడంతో విషయం తెలుసుకున్న ఎంపీ మాలోత్ కవిత వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోంపాక నాగమణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణరెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి, పినపాక పట్టినగర్ మాజీ ఎంపీటీసీ తోటమల్ల సరితా, పోతిరెడ్డి గోవిందారెడ్డి, బిఆర్ఎస్ మండల బిసి అధ్యక్షులు చేతుల పెద్ద వీర్రాజు, నల్లమోతు సురేష్, పేరం బాలిరెడ్డి, దారం కృష్ణారెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, చింతా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## హస్తంలో చేరిన కారుపార్టీ ప్రజా ప్రతినిధులు

చంద్రుగొండ, జూలై 22 - ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఒంటెద్దు పోకడలకు నిరసిస్తూ చంద్రుగొండ మండలంలో ఇప్పటికే పలువురు సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఖమ్మంలో జరిగిన బహిరంగ జనగర్జన సభలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం పాఠకులకు విదితమే. అదే రోజు టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బోజ్యా నాయక్ మాట్లాడుతూ... దశల వారీగా మండలంలో టీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు ఉంటాయని సవాల్ చేసిన దానిలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో చైర్మన్‌గా ఎంపికై మొదటి సారిగా అశ్వారావుపేటలో జరగనున్న సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొంటున్న శ్రీనివాసరెడ్డి సమక్షంలో మండలంలోని నలుగురు టీఆర్ఎస్ సర్పంచ్‌లతో పాటు సొసైటీ డైరెక్టర్లు పలువురు టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. మంగయ్య బంజర్ సర్పంచ్ సునీతా, వెంకట్యాతండా సర్పంచ్ బాలాజీ, పోకలగూడెం సర్పంచ్ నిరోషా, దామరచర్ల సర్పంచ్ లక్ష్మీపతితో పాటు పలువురు ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, అదే విధంగా సొసైటీ డైరెక్టర్లు తీట్ల మారతమ్మ, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ మోతీతో పాటు మరికొందరు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భోజ్యా నాయక్ మాట్లాడుతూ... అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి మండలాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, సారేపల్లి శేఖర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రాఘవులు, కేశబోయిన నరసింహారావు, కోటేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల గురించి సీఎం కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఎస్ఆర్‌టీ, వనమా నగర్, మాయాబజార్‌లో నివసిస్తున్న స్థానికులకు ఇళ్ల కట్టుకోవడానికి సింగరేణి స్థలం కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. వెంటనే సింగరేణి సీఎండీని స్థలం కేటాయించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలపై సీఎం కేసీఆర్‌ను విన్నవించగా ఎమ్మెల్యే వనమా విన్నపంపై ఆయన స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని సీఎంవో అధికారులను ఆదేశించారన్నారు. సుజాతనగర్ పంచాయతీ వేపలగడ్డ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా చేయాలని సీఎంను ఆయన కోరారు.



# గోదారమ్మ దోబూచులాట

**-నేటి ఉదయానికి మరో సారి ప్రమాద ఘటికలు మ్రోగించనుంది**

**-ప్రత్యేక అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన మంత్రి పువ్వాడ**



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి గత నాలుగు రోజుల నుండి దోబూచులాట ఆడుతుంది. గత బుధవారం నుండి వరద ఉధృతి ప్రారంభం అయ్యి గురువారం రాత్రి 10 గంటలకు 44.3 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహించింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి హుటాహుటిన జిల్లా ప్రజాప్రతినిధులను, అదికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసి ఎటువంటి విపత్తును అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 44.3 అడుగుల నుండి క్రమక్రమంగా నెమ్మదిగా భద్రాచలం వద్ద గోదావరి తగ్గుతూ శనివారం ఉదయం 9 గంటలకు 39.4 అడుగులకు చేరుకుంది. అయితే గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు ఎడతెరుపు లేని వర్షాలు కురవడంతో ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీనితో సుమారు రూ.8లక్షల క్యూసెక్కుల నీరు ఎగువ ప్రాంతం నుండి గోదావరి పరివాహకంలోనికి విడుదల చేయడంతో శనివారం ఉదయం 10 గంటల నుండి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూ క్రమక్రమంగా పెరుగుతూ రాత్రి 8 గంటలకు 41.1 అడుగులకు చేరుకుంది. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేటి ఉదయానికి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించే అవకాశం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు క్షేత్రస్థాయిలో బస చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్ నందు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరదల ప్రత్యేక అధికారులు అనుదీప్, కృష్ణ ఆదిత్య, గౌతమ్‌పోట్రు జిల్లా ఎస్పీ వినీత్ ఇతర అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన మూడు రోజుల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల్లో కొనసాగుతున్న పరిస్థితులు, చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. సీఎం కేసిఆర్ వరదలపై ఎప్పటికప్పుడు తనకు స్వయంగా ఫోన్ ద్వారా ఇక్కడ పరిస్థితులకు తెలుసుకుంటున్నారని, వరదల వల్ల ప్రజలకు ప్రాణ నష్టం గాని, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భద్రాచలం వద్ద క్రమేపీ తగ్గటం, పెరగడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో వరదలు ఆధీనంలోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం విశ్రమించరాదని సూచించారు. అలాగే వరద వచ్చి తగ్గిన ప్రాంతాల్లో, ప్రజల నివాస ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య, వైద్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు సూచించారు. వర్షాలు, వరదల వల్ల పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ చేయాలని, దోమల వ్యాప్తి నియంత్రణకు మురుగునీటి నిల్వలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నీటి నిల్వలున్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్, రసాయనాలు చెల్లాలని, వ్యాధులు ప్రజల కుండా వైద్య క్యాంపులు నిర్వహించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, తగిన వైద్యాధికారులను సిబ్బందిని అందుబాటులోకి ఉంచాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా జరగాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, అందుకు గాను అవసరం అయిన ప్రతి చోట మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల నుండి తరలించిన వారిని అప్పుడే ఇళ్ళకు పంపకుండా పూర్తిగా వరదలు తగ్గుముఖం పట్టే వరకు వారికి నచ్చజెప్పి పునరావాస కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు. వారికి మంచి భోజనం, త్రాగునీరు, విద్యుత్ తదితర వసతులు ఏర్పాటు కొనసాగించాలని అన్నారు. నిత్యం పోలీసు యంత్రాంగం ఆయా ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీసు శాఖను ఆదేశించారు.



## నూతన పోలీస్ స్టేషన్ సందర్శించిన ఐజి చంద్రశేఖర్‌రెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని శనివారం ఐజి చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో గల బ్రిడ్జి సమీపంలో వరద ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, పాల్వంచ డిఎస్పి వెంకటేష్, సిఐ, ఎస్ఐలు ఉన్నారు.

## శభాష్ భద్రాచలం పోలీస్

భద్రాచలం క్రైం ప్రభాతవార్త:



భర్తతో గొడవపడి గోదావరి నదిలో దూకడానికి వెళ్తున్న మహిళను భద్రాచలం పోలీసులు ప్రసాద్, శ్రీనివాస్, సురేష్, రామనాథం, రాజేష్ కన్నలు కాపాడారు. వివరాల్లోకి వెళితే శనివారం మధ్యాహ్నాం భద్రాచలంలోని అశోక్ నగర్, కొత్తకాలనీకి చెందిన ఒక మహిళ తన భర్త మందలించాడని మనస్తాపం చెంది గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నిస్తున్న క్రమంలో డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఆ మహిళను కాపాడారు. కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మహిళను కాపాడిన పోలీసులను భద్రాచలం ప్రజలు అభినందించారు.



## భద్రాచలం ట్రాఫిక్ ఎస్సైగా ఎం.శ్రీనివాస్

**-టౌన్ సివిల్‌ఎస్సైలుగా పీ.వీ.ఎన్.రావు, జీ.విజయ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జోన్ - 4 పరిధిలోని ఎస్సైల బదిలీలు చేస్తూ శుక్రవారం జిల్లా సూపరింటెండెంట్ పోలీసు కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినవి. ఇందులో భాగంగా భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్ ఎస్సైగా పనిచేస్తున్న పీ.వీ.ఎన్.రావును టౌన్ పోలీసు స్టేషన్‌కు సివిల్ ఎస్సైగాను, అదేవిధంగా పాల్వంచ రూరల్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను భద్రాచలం ట్రాఫిక్ ఎస్సైగాను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. కొత్తగూడెం 1టౌన్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా ఎస్సై జీ.విజయను భద్రాచలం టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. గతంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన ఎం.శ్రీనివాస్‌ను సుదీర్ఘ కాలం తరువాత మరలా అదే స్థానంకు బదిలీ చేయడం విశేషం.

## వరద ప్రభావిత ప్రాంతాలలో ఐజీ సుడిగాలి పర్యటన

భద్రాచలం ప్రభాతవార్త:



గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతిని పరిశీలిస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో పాలొన్నారు. బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లను సందర్శించి ఆయా ప్రాంతాల స్థితిగతుల గురించి జిల్లా ఎస్పీ వినీత్.జి ఐపిఎస్‌ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ఉన్న ప్రవేశ మార్గాలను, జిల్లా నుండి బయటకు వెళ్లే మారాల గురించి తెలుసుకుని, అట్టి మారాలలో పకడ్బందీగా చెక్ పోస్టును ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేపట్టి గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణాను అరికట్టడంలో బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగానే అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నది క్రమంగా పెరిగే అవకాశం ఉందని, కావున లోతట్టు ప్రాంతాలు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారిన వాగులు, వంకల వద్ద పోలీసు అధికారులు నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, ఎస్పై ఇన్‌స్పెక్టర్స్ నాగరాజు, రాజు వర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కెచ్చెల కల్పన డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద కార్యాలయంలో శారద అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో కల్పన మాట్లాడుతూ .. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందుటకు అక్కడి తెగల మధ్య ఘర్షణలు రెచ్చగొట్టడం వల్లనే మణిపూర్‌లో మంటలు రగులుతున్నాయని కల్పన ఆరోపించారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలను ఖండిస్తున్నామని, నేరస్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. సంఘటనలకు బిజేపీ ప్రభుత్వం బాధ్యత వహించి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమారి, నాగరత్నం, రేవతి, చిన్న తల్లి, జయమ్మ, శాతక్క, రమ, ఫిర్దోజు, షకీరా, నశీమా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ సంచార ప్రదర్శన రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

ఖమ్మం, జూలై 22, ప్రభాతవార్త ః

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర ఎంతో కీలకమైనందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఓటరుకు ఓటింగ్‌పై అవగాహనకు ఏర్పాటు చేసిన అవగాహన, సంచార ప్రదర్శన రథాలను కలెక్టర్ స్దానిక పాత బస్‌స్టాండ్ వద్ద జెండా ఊసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు అందరూ తమ ఓట్లు హక్కును వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్దాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో శాసన సభా నియోజకవర్గాల వారీగా ఒక్కొ శాసన సభ నియోజకవర్గానికి రెండు చొప్పున సంచార రథాల (మొబైల్ వాహనాల) ద్వారా గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు విశేష ప్రాధాన్యం వుందని, ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఓటు హక్కు నమోదు అయిందు..?





లేనిది... గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ రెవిన్యూ సహాయకుల నుండి పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ బిల్ కలెక్టర్ల ద్వారా తెలుసుకోవాలని, ఓటు హక్కులేని వారు వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. 2023 అక్టోబర్ 01నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారంతా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈవీఎంల పనితీరుపై అవగాహన కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఐడీవోసి, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల్లో నియోజకవర్గ కేంద్రాల తహాశీల్దార్ కార్యాలయాల్లో ఇట్టి అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అబినవ్, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఏసీపీ ధశరథం, ఖమ్మం అర్బన్, రూరల్ తహాశీల్దార్‌లు శైలజ, సుమ, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, అదికారులు పాల్గొన్నారు.






## 9వ విడత హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 50వ డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఖమ్మ కార్పొరేషన్ పరిధిలో గల 50వ డివిజన్ నందు శనివారం హరితహారం కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కల్ని నాటాలని, సూచనలు చేశారు. ఖమ్మం నగరని ఆకుపచ్చని ఖమ్మంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సుమారు 200 మొక్కలను డివిజన్‌లో నాటుతున్నట్లు స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డివిజన్ నాయకులు శ్యామ్, ఎండి గౌస్, కట్టా రాణి, రమేష్, హుస్సేన్ ఖాన్, దమ్మలపాటి సురేష్ చౌదరి, గంట భీమయ్య, భాస్కర్‌రావు, జవాన్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రముఖ తెలంగాణ సాహితి యోధుడు, పద్య రచన కావ్య పితామహుడు దాశరథి కృష్ణమాచార్య 98వ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ సాంస్కృతిక కళాకారుల ప్రచార కార్యదర్శి పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పిలకా నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. పద్యరచన, ప్రావిణ్యాన్ని, తెలుగు సంస్కృతం, సాహిత్యానికి ఎనలేని కృషి చేస్తూ "నా తెలంగాణ కోటి రతనాల వీణ " అన్న నినాదంతో నిజాం కాలం నాటి నిరంకుశ పాలనపై జైలు గోడలపై తన కవితలతో తెలంగాణ ప్రజల కన్నీళ్ళను, అగ్నిధారగా మలిచి తెలంగాణ ఏర్పాటు కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సాహితి యోదుడు దాశరథి అని ఆయన అన్నారు. దాశరథి రగిలించిన చైతన్య స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యిందని, ఎంతో మంది ఆయనను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని, ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, సహాయ కార్యదర్శి కెల్లా శేఖర్, జిలకర్ర గంగరాజు, ఆకుల అనిల్, దేగల రవి, జంగిటి రాము, పొడకలపల్లి శ్రీను, కాకర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## మణిపూర్‌లో ఆదివాసీ మహిళను నగ్నంగా ప్రదర్శన చేసిన దుండగులను శిక్షించాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ప్రదర్శన చేసి అత్యాచారం చేసి చంపిన దుండుగులను శిక్షించాలని, మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా ఖమ్మం టౌన్ కమిటీ డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఆవుల అశోక్, పార్టీ నగర కార్యదర్శి కామ్రేడ్ టి.ఝాన్సీలక్ష్మీ, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్.శిరోమణి, ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాస్, పీవైఐ ఖమ్మం నగర కార్యదర్శి కామ్రేడ్ డి.చందు, పార్టీ నాయకులు బొల్లి కొమురయ్య, ఏం.లక్ష్మినారాయణ, ఐతనబోయిన వెంకన్న, నాగయ్య, ఐఎఫ్‌టియు నాయకులు బొమ్మకంటి రమేష్, జే.రాంబాబు, జి.రాంబాబు, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో గిరిజన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితులను ప్రజా కోర్టులో ఉరితీయాలి

-మహమ్మద్ అష్రీఫ్ డిమాండ్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులుపై జరుగుతున్న ఘోర మారణకాండ భారతదేశాన్ని మతోన్మాద దేశంగా మార్చే పనిలో పడి రాక్షసుల్లాగా వ్యవహరిస్తున్న మత తీవ్ర వాదులను అంతర్జాతీయ న్యాయ స్థానాలు దండించాలని, బీజేపీ ప్రభుత్వ హాయాంలో మహిళలకు రక్షణ కరువైందని, మణిపూర్ సంఘటన ఇందుకు నిదర్శనమని మహ్మద్ అష్రీఫ్ విమర్శించారు. మణిపూర్‌లో జరిగిన సంఘట చూసిన వారిలో కనీస మానవత్వం ఉన్నవారు సహించలేరని, మణిపూర్‌లో ఇద్దరు మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన సంఘటన యావత్తు దేశాన్ని కలిచి వేసిందని, కానీ మోడీ మాత్రం కనికరించడం లేదని అష్రీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నో రోజులుగా జరుగుతున్న అల్లర్లను కేంద్ర ప్రభుత్వం అదుపు చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదని, మోడీ ప్రభుత్వ చేతకాని తనానికి ఈ ఘటన నిలువుటద్దం అని హితవు పలికారు. మణిపూర్లఓ పర్యటించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ఇంపాల్లో చర్చి భవనాలను తగల బెట్టినా తప్పు బట్టకపోవడం పట్ల ఈ అల్లర్లకు బీజేపీయే ఉసిగొల్పిందనేది స్పష్టం అవుతుందని అన్నారు. వెంటనే మణిపూర్ ముఖ్యమంత్రిని జర్తరఫ్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## అభివృద్ధికి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 45వ డివిజన్ రవి స్వీట్ షాప్ నందు మున్సిపల్ సాధారణ నిధులు రూ.90లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, జక్కుల లక్ష్మయ్య, జక్కుల వెంకటరమణ, గుమ్మడి వెల్లి శ్రీనివాసరావు, వల్లూరి విజయ్, డిఈ శ్రీనివాస్, ఏఈ శ్యామ్ మనోహర్, మేన మహేష్, ఆదినారాయణ, దామోదర్‌రెడ్డి, రాము, ఇక్బ్, చంద్రకాంత్, యాకూబ్, గుప్తా, కృష్ణ అనూప్, తోపుడు బండ్లనాయకులు, అర్పిలు, అంగన్వాడీ టీచర్స్‌ల తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

అశ్వాపురం,జూలై22,(ప్రభాతవార్త).



ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రియాంక అలాను శనివారం పాల్వంచలోని ఆమె కార్యాలయంలో మండలానికిచెందిన శ్రీ శివ కామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేశారు.

## ఏడూళ్ళబయ్యారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజిపి

పినపాక,జూలై22,(ప్రభాతవార్త).



మల్టీజోన్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని ఏడూళ్ళబయ్యారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా స్టేషన్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.అనంతరం స్టేషన్ పరిధిలోని గ్రామాలను మ్యాప్‌లో పరిశీలించారు.గోదావరి వరదలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆస్తినష్టం,ప్రాణ నష్టం వాటిల్లకుండా పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్,మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు,ఏడూళ్ళబయ్యారం సిఐ బి రాజగోపాల్,ఎస్సై నాగూల్ మీరాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో రహదారి మరమ్మతులు చేయించిన ఎంపీపీ

### రహదారిపై వరినాట్లు వార్త కథనానికి ఎఫెక్ట్

అశ్వాపురం,జూలై22,(ప్రభాతవార్త).



ఈ నెల16న వార్త దినపత్రికలో రహదారిపై వరినాటు వేసి నిరసన వ్యక్తంచేసిన గ్రామస్తులు కథనం ప్రచురించినప్పటికీ, అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించక పోవడంతో, ప్రజల అవస్థలను గమనించిన ఎంపీపీ ముత్తినేని సుజాత,వేములపల్లి రమేష్‌బాబు తమ స్వంత ఖర్చులతో గుంతలలో గ్రావెల్ పోయించి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే లేడని, నియోజక వర్గంలో వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేశామని చెపుతున్న నాయకులకు ఈ రోడ్డు గురించి తెలియదా అంటూ ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏడుగ్రామాలను కలిపే రహదారిని బాగు చేయాలని గ్రామప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై22:

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల మండలానికి చెందిన 20కుటుంబాలవారు వివిధపార్టీల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసే



అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తెలంగాణ ప్రజలకు పరిచయం చేసింది సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని దేశం మొత్తం ఆచరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్య, చర్ల మండలం బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు, ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ తుర్రం రవికుమార్, పార్టీ నాయకులు సీతాపతిరాజు, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యపనులు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడండి

అశ్వాపురం,జూలై22,(ప్రభాతవార్త).

గత 17రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మెచేస్తున్న నేపథ్యంలో మండలకేంద్రంలోని వీధులలో విపరీతమైన చెత్త పేరుకుపోయిందని, ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండటంతో మురికి కూపంలా తయారై దోమలు విజృంభిస్తున్నాయని అశ్వాపురం పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమలు వృద్ధిచెంది అంటువ్యాధులు ప్రబలే అవకాశాలున్నందున సర్పంచ్,కార్యదర్శి రోజువారీ కూలీలతో పారిశుధ్యపనులు చేయించాలని,పంచాయతీలో నిధులు లేకపోతే తాము కొంత భరించగలమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్ గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చూడాలిః ఎస్పీ జీ వినీత్

కరకగూడెం,(ప్రభాతవార్త):

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ జీ వినీత్ అన్నారు.కరకగూడెం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని పలు రికార్డులను,రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించారు.అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనం పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు పోలీసులు అంకితభావంతో సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.విధులకు సంబంధించి సిబ్బందికి పలుసలహాలు సూచనలు చేశారు.బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని, కేసులను పెండిగ్‌లో ఉంచకూడదని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మావోయిస్టుల వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు అర్థమయ్యేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ నెల 27వ తేదీన నూతన పోలీస్‌స్టేషన్ ప్రారంభించడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయన వెంట మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, సిఐ ముత్యం రమేష్,ఏడూళ్ళ బయ్యారం సిఐ రాజగోపాల్, కరకగూడెం ఎస్సై రాజారాం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆయుర్వేదంతో రోగాలు దూరం

### - ఆయుర్వేద వైద్యనిపుణులు విశ్వనాధమహర్షి

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై22:



ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఆయుర్వేద వైద్యనిపుణులు విశ్వనాధమహర్షి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళ్ళు, కీళ్ళు, మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగరు, మలబద్ధకం, పక్షవాతం, ఆస్తమా, స్త్రీల వ్యాధులు ఆయుర్వేదంతో నయమవుతాయన్నారు. ఈ వైద్యశిబిరాన్ని సింగరేణీయులు, వారి కుటుంబాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతినెలా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు అందజేయాలి

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై22:



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు అందజేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ.నాసర్‌పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, సాంబశివరావు, శ్రీనివాస్, రవికుమార్, ముత్యాలరావు, గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### మహిళలపై దాడులను అరికట్టాలి


టేకులపల్లి/గుండాల? — ఇల్లెందు,జూలై 22,(ప్రభాతవార్త).

మణిపూర్ రాష్ట్రం లో మహిళలపై జరిగిన అత్యాచారానికి పాల్పడిన నిందుతులను కఠినంగా శిక్షించాలని.గిరిజన మహిళలపై దాడులను అరికట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం మణిపూర్‌లో జరిగిన అఘాయిత్యాలను ఖండిస్తూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలను వివస్త్రలను చేసి సామూహిక అత్యాచారం చేయడం దారుణమైన చర్య అని విమర్శించారు. కేంద్రప్రభుత్వం చొరవ తీసుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య, హేమాంద్రి, ఉపేందర్ రెడ్డి, సతీష్, బాలాజీ, రాజు, క్రాంతి, రాజుకన్య, సబిహాభాను, సునిత, కవిత, యాకోబి, రాణి, రాంనర్సయ్య, సంపత్,ఉప్పలయ్య,సుధాకర్,వీరన్న,దయాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో కాంగ్రెస్‌దే విజయం

**- విలేకరుల సమావేశంలో**

**బెల్లయ్య నాయక్ వెల్లడి**



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని జాతీయ కాంగ్రెస్ గిరిజన నాయకుడు బెల్లయ్య నాయక్ వెల్లడించారు. ఇల్లెందులోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే దంపతులపై పలు వ్యాఖ్యలు చేశారు. విద్యావంతురాలు కావడంతో కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చి గెలిపిస్తే వెంటనే టీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. గిరిజన జాతులకు అవమానం కలిగించే విధంగా రేగా కాంతారావు, ఇల్లెందు ఎమ్మెల్యేలు పార్టీలు మారారని వాపోయారు. కార్యకర్తల శ్రమను, కష్టాన్ని అమ్ముకున్న వ్యక్తులని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన వారంతా కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా నాలుగు నెలలు తమపని తాము చేసుకోండని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. డిపాజిట్ కూడా రాని పరిస్థితిలో ఉన్న వారంతా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇల్లెందులో అభ్యర్థి ఎవరైనా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తారని, 30 వేలకు పైగా మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. గుర్తు కోసం, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియేల్, మండల అధ్యక్షుడు పులి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి, నాయకులు భూక్య దళ్‌సింగ్‌నాయక్, డాక్టర్ శంకర్‌నాయక్, శంకర్‌నాయక్, బానోత్ విజయలక్ష్మి, డాక్టర్ రవి, పాపారావు, కిశోర్, ఐజాక్, వాసుదేవ్, శ్రీరామ్, జీవీ భద్రం, ఆర్.జగన్నాథం, ఈశ్వర్‌గౌడ్, వెంకటనారాయణ, లక్ష్మణరావు, లింగాల జగన్నాథం, మహబూబ్, తోట వెంకటేశ్వరరావు, చంద్రకళ, చెంచమ్మ, సుమిత్‌కోరి, కమల్, కృష్ణ, సలీమ్, కాయం రమేష్ తదితరులు పాలొన్నారు.

# మణిపూర్ ఘటనను వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మ దహనం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానవీయ సంఘటనను నిరసిస్తూ శనివారం ఇల్లెందు పాతబస్టాండ్ సెంటర్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ మహిళలపై జరిగిన అమానవీయ సంఘటనను తీవ్రంగా కలిసి వేసిందన్నారు. మణిపూర్‌లోని కాంగ్ సాక్సి జిల్లాలో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికే అవమానమని, ప్రపంచ దేశాలలో దేశ పరువు ప్రతిష్టను బజారున పడేసిందని అన్నారు. కొంతకాలంగా మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు చెలరేగుతున్నప్పటికీ దేశ ప్రధాని నోరు మెదపకుండా ఉండటం ఏమిటని విమర్శించారు. కులమతాల పేరుతో ఆకతాయిలు రెచ్చిపోయి ఏకంగా భర్తల ముందే భార్యల బట్టలు ఊడదీసి అత్యాచారం చేసి నడిరోడ్డుపై ఊరేగించి దేశ పరువు, ప్రతిష్టను అప్రతిష్టపాలు చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. వికృత చర్యలకు పాల్పడిన అగంతకులకు సహకరించిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్ష పడే విధంగా ప్రధాని మోదీ చర్య తీసుకొని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశం ఏదో ఒక రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చు పెడుతూ రెచ్చగొడుతూ సాదారణ ప్రజలను మహిళలను బలి చేయడం సరైంది కాదని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు దేవరకొండ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, వివిధ పార్టీల నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, నబి, నాయిని రాజు, బుర్ర వెంకన్న, డి.ప్రసాద్, బానోత్ రామ్‌సింగ్, పొడుగు నరసింహారావు, చింత ఉదయ్, ఎట్టి నరసింహారావు, రాంమచందర్, సర్పంచులు మోకాళ్ల కృష్టణ, సంతు, సరోజిని పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్లపై కేసీఆర్ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని 17 రోజులుగా నిర్వదిక సమ్మె చేపట్టిన కార్మికుల పట్ల ఏ మాత్రం స్పందించకుండా ఉన్న కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. ఇల్లెందులో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 12,600 పంచాయతీల్లో 1.50 లక్షల మంది కార్మికులు అవసరం ఉండగా, 60 వేల మందిని మాత్రమే కేటాయించి గ్రామపంచాయతీ వర్కర్లపై మరింత పనిభారాన్ని పెంచి కనీస వేతన చట్టాన్ని కూడా అమలు చేయకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ వర్కర్లకు వేతనాలు




చెల్లించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించి కేవలం రూ.6,500 నుంచి 9 వేల వరకు చెల్లిస్తున్నారని తెలిపారు. వర్కర్లను మల్టీపర్పస్ వర్కర్స్ అనే ముద్దు పేరును పెట్టి 12 గంటలకు పైగా పనులకు ఉపయోగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పొంగి పొర్లుతున్న పారికలవాగు చెరువు అలుగు

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం రామచంద్రునిపేట పంచాయతీ పరిధిలోని పారికలవాగు అలుగు పొంగి ప్రవహిస్తుంది. ఈ ఏడాది కురిసిన మొదటి వర్షాలకే వాగుల్లోంచి వచ్చిన వరదకు చెరువు నిండుకుంది. దీనితో అలుగు పొంగి ప్రవహిస్తుంది. పారికలవాగు చెరువు ఆయకట్టు 750 ఎకరాలకు పైగా ఉంటుంది. మొదటి వర్షాలకే అలుగు పొంగి ప్రవహిస్తుండటంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏటా పండే వరి పంట ఈ ఏడాది కూడా పండుతుందన్న ఆశాభావంతో ఉన్నారు. చెరువు అలుగు జలపాతాన్ని మరిపించే విధంగా ఉంటుండటంతో బోడు పరిసర ప్రాంత ప్రజలను



ఆకర్షిస్తుంది. అలుగు ప్రాంతానికి వెళ్లి జలకాలాడటం విశేషం. అలుగు ప్రాంతం చూపరులను ఆకట్టుకుంటుంది. దీనితో బోడు పరిసర ప్రాంత ప్రజలే కాకుండా మండల ప్రజలు కూడా వచ్చి తిలకిస్తుంటారు.




## 24న ఇల్లెందులో ఆయుర్వేద వైద్యశిబిరం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కార్మికులు, కుటుంబ సభ్యులకు, ఇల్లెందు పరిసర గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈనెల 24న ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో సింగరేణి సేవా సమితి ద్వారా ఆయుర్వేద వైద్యశిబిరం జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం పది గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులు, కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల పట్టణ ప్రాంత ప్రజలు విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ హైదరాబాద్ వారితో ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. తగిన లాభాపేక్ష లేకుండా మందులు తగు మూల్యంతో ఇస్తారని, షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతానం, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షిస్తారని తెలిపారు.

***25న వాహనాల లక్కీ డ్రా నిర్వహణ : జీఎం***

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఏరియా ఆస్పత్రిలో నిర్వహణకు 2 నాన్ ఏసీ అంబులెన్స్ వాహనాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 25న లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జాన్ ప్రసాద్ తెలిపారు. జూన్ నెలలో టెండర్లు కోరుతూ ప్రకటన విడుదల చేశామని, అట్టి నాన్ ఏసీ అంబులెన్స్ వాహనాలను, ఏసీ అంబులెన్స్ వాహనాలుగా సింగరేణి యాజమాన్యం మార్చడం జరిగిందని, అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలో టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జీఎం కార్యాలయంలో సాయంత్రం మూడున్నర గంటలకు లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులందరూ సకాలంలో లక్కీ డ్రా నిర్వహణలో హాజరు కావాలని జీఎం తెలిపారు.

## భూనిర్వాసితుల ఉద్యోగాల విషయంలో ర్రాష ప్రభుత్వం వైఖరి తెలపాలి

ఇల్లెందు, ప్రభాతవార్త :



జూన్ 30న న్యూదిల్లీలోని జాతీయ ఎస్టీ కమీషన్ ఆధ్వర్యంలో సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలనే అంశంపై నిర్వాసితులకు, సిగరేణి అధికారుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో నిర్వసితుల తరుపున మహాశక్తి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాలోత్ దిలీప్ కుమార్ తన వాదనలను వినిపించినట్లు తెలిపారు. జేకే-5 ఓపెన్ కాస్ట్‌లో జీవోఎంఎస్ నెంబర్ 68 ప్రకారం 104 కుటుంబాల నిర్వాసితులు ఉన్నట్లు తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 34 ప్రకారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సి ఉండగా కేవలం 48 కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చినట్లు కమీషన్‌కి తెలిపామన్నారు. మిగిలిన కుటుంబాలకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి సీఎండిని జాతీయ ఎస్టీ కమీషన్ ఆదేశించింది. జీవోలను పరిశీలించిన తర్వాత సింగరేణి అధికారులను వివరణ అడగగా జీవో 68 వేరని, జీవో 34 వేరువేరని అంటున్నారని తెలిపారు. జీవో 34 ప్రకారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చామని, జీవో 68 ప్రకారం అన్ని కుటుంబాలకు ఇవ్వాల్సి ఉంటుందని, జీవో 34 ప్రకారం అలా ఉద్యోగాలు ఇవ్వలేమని సింగరేణితరుపు డైరెక్టర్ ఎన్.బలరాం కమీషన్‌కు తెలిపారని దిలీప్‌కుమార్ తెలిపారు. జీవో 68 ప్రకారం ఉన్న కుటుంబం నిర్వచనం ప్రకారమే 45 కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారని, మిగిలిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం అనేది నిర్వాసితుల పట్ల వివక్షత చూపించడమే అవుతుందని దిలీప్‌కుమార్ తెలిపారు. ఇరు వాదనలు విన్న కమీషన్ న్యాయశాఖ, తెలంగాణ ప్రభుత్వ వైఖరిని, తెలంగాణ ఆర్అండ్ఆర్ పాలసీని, ఇండస్ట్రియల్ పాలసీపై 15 రోజుల్లోగా కమీషన్‌కు నివేదనను అందజేయాలని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ని ఆదేశిస్తూ నోటీసులు ఇచ్చారని దిలీప్‌కుమార్ తెలిపారు.




# అధికారం ఎవడబ్బ సొత్తు కాదు!

- రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే-బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి-పొంగులేటి సమక్షంలో పలువురు కాంగ్రెస్ తీర్థం

## పేటలో భారీ ర్యాలీతో పొంగులేటికి స్వాగతం

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): అధికారం ఎవడబ్బ సొత్తు కాదని, కల్వకుంట కుటుంబ పాలనకు ఇంకా నాలుగు నెలలు మాత్రమే మిగిలి ఉందని మాజీ ఎంపి, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రచార కమిటీ కో చైర్మన్‌గా ఎన్నికై తొలిసారిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి వస్తున్న పొంగులేటికి స్థానిక నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో స్థానిక వ్యవసాయ కళాశాల నుండి భారీగా కార్లతో పట్టణంలో అభిమానులకు అభివాదం చేసుకుంటూ పొంగులేటి ప్రదర్శన సాగింది. స్థానికంగా ప్రజలు, నాయకులు బ్రహ్మరథం



పట్టడంతో కాంగ్రెస్‌లో నయా జోష్ నెలకొంది. పొంగులేటి బుల్లెట్ బండి తోలి స్థానికులను ఉత్సాహపరిచారు. అనంతరం స్థానిక శ్రీ సత్య సాయి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరయ్యారు. ఈక్రమంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన జనగర్జన సమావేశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చిందన్నారు. ఈ ప్రభుత్వం సభ విజయవంతం కాకుండా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. బంగారు తెలంగాణ సాధిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కల్వకుంట కుటుంబానికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 నియోజకవర్గాలు గెలిచి కానుకగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్‌లో ఒకటే గ్రూపు ఉందని అది రాహుల్‌గాంధీ గ్రూపు అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జారె ఆదినారాయణ, వగ్గెల పూజ, జూపల్లి రమేష్, బత్తుల అంజి, మొగళ్ళపు చెన్నకేశవరావు, అట్టం రమ్య, వేముల భారతి, తిరుమల, కేదర్‌నాద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.







# 17వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

## పొంగులేటికి జిపి కార్మికుల వినతి

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జిపి కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ క్రమంలో కార్మికులు పొంగులేటికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేంతవరకూ కార్మికులకు అండగా నేనుంటానని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన



డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్, పంచాయతీ కార్మిక జెఎసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సంఘీభావం:

పలు డిమాండ్‌ల సాధనకై గత 17 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న జిపి



కార్మికులకు సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. జిల్లా నాయకులు కె పుల్లయ్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న జిపి కార్మికులు ప్రభుత్వాలు మారుతున్నా చేసిందేమీ లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం

## 27న కలెక్టరేట్ ముట్టడి

దమ్మపేట, జూలై 22 (ప్రభాతవార్త): గత 17 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌ల సాధనకై విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. శనివారం సమ్మె శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ ఓవైపు వర్షాలతో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు అంటువ్యాధులకు గురౌతున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వానికి



పట్టింపులేదని ఆరోపించారు. కార్మికుల విషయంలో మొండి వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈనెల 27న కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా సమ్మెలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులకు భోజన వసతి కల్పించిన



తోట నాగముత్యం దంపతులకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, పెంకి ప్రభాకర్, బసవయ్య, ఉదయ్, నాగార్జున, సహదేవుడు, అన్నవరం, రాంబాబు, వెంకటేశ్వరావు, గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనను ఖండించిన ప్రగతిశీల సంఘం



దమ్మపేట ఏజెన్సీ, జూలై 22, (ప్రభాతవార్త): మణిపూర్‌లో కూకి తెగకు చెందిన ఆదివాసీ మహిళలను వివస్త్రలను చేసి లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మహిళా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జగ్గారంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి నిందితుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రగతి శీల మహిళా సంఘం పాల్వంఢ డివిజన్ కార్యదర్శి సోడెం దుర్గమ్మ మాట్లాడుతూ మణిపూర్‌లో ముగ్గురు ఆదివాసీ మహిళలను వివస్త్రలను చేసి పోలీస్‌ల ఎదుటే ఊరేగించి లైగింక దాడులు జరిపినా పోలీసులు కేసు నమోదు చేయకుండా ఈ విషయాన్ని నెల రోజులకు పైగా గోప్యంగా ఉంచడం అన్యాయమన్నారు. ఘటన దగ్గర నుండి ఇంటర్నెట్ సౌకర్యం సైతం నిలిపివేయడం నిలిపివేయడం పై పాలకుల పాత్ర ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశమంతా నిరసనల వెల్లువ కొనసాగుతుండటంతో ఒకరిని అరెస్టు చేశారని, మిగిలిన వారిని కూడా అరెస్టు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంత సంఘటన జరిగినా ఇప్పటి వరకు ప్రధాని నరేంద్రమోడీ, మణిపూర్ ముఖ్యమంత్రి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆదివాసీ తెగకు చెందిన మహిళ రాష్ట్ర పతి పదవిలో ఉండి కనీసం ఘటనపై స్పందించక పోవడం చాలా బాధాకరమన్నారు. మణిపూర్ కాంగ్ పోక్పి లో మహిళలపై దాడికిపాల్పడిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లాన నాయకురాలు లక్ష్మీ రాజమ్మ,నాగమ్మ, మేరమ్మ తదితర మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ సర్పంచ్

దమ్మపేట ఏజెన్సీ, జూలై 22, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రచార కో- కన్వీనర్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం అశ్వారావుపేట కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ సమక్షంలో దమ్మపేట మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ శనివారం కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మణిపూర్ ఘటన దేశానికే మాయని మచ్చ

అశ్వారావుపేట టౌన్, జూలై 22 (ప్రభాతవార్త):



మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై జరిగిన సంఘటన దేశానికే మాయని మచ్చ అని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనను నిరశిస్తూ పట్టణంలో ప్రదర్శన జరిపారు. బాడిస లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన, హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మోడీ ప్రభుత్వం రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, జి గంగ, కుంజ అర్జున్, బాబూరావు, నారాయణ, లక్ష్మణరావు, రాము, ముత్తమ్మ పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పథకంతోనైనా గృహాల సమస్య తీరేనా..?

## -ప్రమాదకరంగా మారిన ఆదివాసీల ఇళ్లు-భయం గుప్పిట్లో గిరిజన కుటుంబాలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 22*

గత కొన్ని సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరీ అవుతాయని నిరీక్షించినా ఫలితం లేకపోవడంతో ప్రభుత్వం నూతనంగా స్వంత ఇంటి స్థలం ఉంటే గృహలక్ష్మీ పథకం ద్వారా రూ. 3లక్షలు ఇంటి నిర్మాణాలకు అందజేస్తామని చెప్పటంతో ఈ దఫా అయినా తమ ఇళ్ల సమస్య తీరుతుందా అని గిరిజన కుటుంబాలు నిరీక్షిస్తున్నారు. వర్షాకాలంలో ఇంటిపై కప్పులు రాలి పడిపోవడం, దిన దిన గండం నూరేళ్ల అయుష్షు లాగా గిరిజన కుటుంబాలు తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. ఇటీవల కురుస్తున్న బారీ వర్షాల కారణంతో గుట్టకింద గుంపులో పలు గిరిజన కుటుంబాలు భయం గుప్పిట్లో నివసిస్తున్నారు. ప్రతి రోజు భారీ వర్షం కురవటంతోపాటు ఇంటి పై కప్పులు రాలి పడిపోవడం ఇబ్బందికరంగా మారింది. దినదిన గండం నూరేళ్ల ఆయుష్షులాగా గిరిజన కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కూలిపోయే ఇళ్లలో బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నామని తెలుపుతున్న అధికారులు ఈ గిరిజన గ్రామాన్ని పట్టించుకోకపోవడం గమనార్హం. వర్షాకాలం వచ్చిందంటే మోకాళ్లలోతు నీళ్లలో ఉండాల్సిన పరిస్థితి, ఒకవైపు పైకప్పు కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంతో పాటు ఇనుపరాడ్డు తేలి దర్శనం ఇస్తున్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని గిరిజన కుటుంబాలు కూలటానికి సిద్దంగా ఉన్న ఇళ్లల్లోనే నివసిస్తూ ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్దంకాని విషయం. తాము నివసిస్తున్న



ఇంటికైకప్పు పడిపోతుందని తెలిసిన భయం ఒకవైపు, తమ కుటుంబ సభ్యులు రక్షించుకునే క్రమంలో ఆ ఇంటి పరిసరాల్లోనే రేకులు వేసుకుని ఆవాసం ఉంటున్న దుస్థితి. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి...సింగరేణ మండలం గుట్టకింద గుంపు గ్రామంలో 50కి పైగా కుటుంబాలు కూలిపోయే ఇళ్లలోనే నివసిస్తున్న పరిస్తితి, ఆ గిరిజన కుటుంబాలు వర్షాకాలం తడుస్తూ, చలికాలం గజగజ వణుకుతూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్న తీరుకు నిదర్శనం. గత 20 ఏళ్ల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం గిరిజనులు తలదాచుకోవటానికి ఇళ్లు మంజూరు చేసింది. నాణ్యతా ప్రమాణాలు లోపభూయిష్టంగా ఉండటంతో సరైన ప్రణాళికలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల నేడు ఆ ఇళ్లు శిధిలావస్తకు చేరుకున్నాయి. ఇంటిపై కప్పు కుంగిపోవడంతో పాటు ఇనపరాడ్లు తేలిపోయిన ఈసం రామకోటమ్మ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తమ కుటుంబంలో 7గురు సభ్యులం ఉన్నామని వర్షాకాలం వస్తే వరద నీటితో పూర్తిగా వరదనీటితో నిండిపోతుందన్నారు. తమ ఇంటిలో వంట గది, పక్క గదులకు కూడా ఇంటి పై కప్పు పడిపోయి ఇనపరాడ్లు వంగిపోయాయన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇకపోతే ఆదివాసీ కుటుంబానికి చెందిన ఈసం వెంకటలక్ష్మీ మాట్లాడుతూ తమ ఇంట్లో పూర్తిగా నివసించలేని దుస్తితి నెలకొనడంతో ఇంటిముందు రేకులు వేసుకుని చుట్టూ తడికలు కట్టి కాలం వెళ్లబుచ్చుతున్నామని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రబుత్వం గుట్టకిందగుంపు గ్రామాన్నిపంచాయతీగా మార్చారు. దీనికి తోడు ఆ గ్రామంలో అంతర రహదారుల పరిస్తితి అద్వాన్నంగా ఉంది. గిరిజన కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న దాత పర్సా పట్టాభిరామారావు, వారికి ఇళ్ల కోసం స్తలం దానం చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఉమ్మడి పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిదులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం లేదని ప్రస్తుత గ్రామ సర్పంచ్ ఎట్టి రజనీరామారావు తెలిపారు. ఇటీవలే ఎంఎల్ఏ, ఇతర ప్రజాప్రతినిధులకు తమ ఇళ్ల బాధ గురించి విన్నవించుకున్నామన్నారు. ఆ గిరిజనకుటుంబాలు గిరిజన మహిళా సర్పంచ్ హయాంలోనైనా డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు కాకపోతాయాయని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి ఆ గిరిజన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# సమాజంలో చైతన్యం రావాలి -మార్పు కోసమే తపన

**-రచయిత, కవి చాగంటి కృష్ణమూర్తి**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 22*

సమాజ సేవలో భాగంగా తాను రచించిన రచనలకు ఆల్ ది బెస్ట్ అకాడమీ సంస్త జీవన సాపల్య అవార్డుతో పాటు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా సాహితీ ఆణిముత్యం అవార్డులతో పాటు సామాజిక అంశాలు, పండుగలు, ఆద్యాత్మికం వంటి 70 అంశాలపై పుస్తకాన్ని రచించి విడుదల చేసారు. ప్రముఖుల చేత సన్మానం పొందిన కవి, రచయిత కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజంలో నానాటికి క్షీణిస్తున్న మానవ సంబంధాలు, అంతరాలు, అరాచకం ప్రబలుతున్న తరుణంలో తన వంతుగా సమాజ మార్పు కోసం జన్మించిన నేలకు బుణం తీర్చుకునే క్రమంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కారేపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను తొలగించే క్రమంలో తన రచనలు , పాటలు వ్యాసాల ద్వారా బావజాలాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్తున్నానని చెప్పారు. సింగరేణి మండలం కమలాపురంలో జన్మించిన తాను ప్రస్తుతం ఇల్లందులో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. తాను పెద్దగా చదువుకోకపోయినా సమాజంలో మార్పుకోసం సామాజిక చైతన్యం కోసం రచనలు, వ్యాసాలు, పాటలు రూపొందించినట్లు చెప్పారు. అక్షరాలను ఆత్మీయులుగా చేసుకుని రచనలను కొనసాగిస్తున్నానన్నారు. తాను 88 సంవత్సరాల వయస్సులో ఉన్న తన రచనల ద్వారా సమాజంలో మార్పు వస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను ఏమీ ఆశించటం లేదని నేడు సమాజంలో ఉన్న



పరిస్తితుల్లో తోటి మనిషికి సహాయం అందజేయడం, సేవా కార్యక్రమాల్లో సమాజాభివృద్దికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను గుర్తించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని సూచించారు.

# లయన్ సేవలకు ఆర్థిక చేయూత

*వైరా,జులై22,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు జిల్లాస్థాయిలోను, క్లబ్ స్థాయిలోను ఆర్థిక సహాయాన్ని అందజేయడంలో జిల్లా గాట్ వైస్ కోఆర్డినేటర్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ముందుంటారని, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అనాననరు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగిన జనరల్‌బాడీ సమావేశం నందు వారు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రకాలుగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉన్నారన్నారు.

2022-23 సంవత్సరానికి గాను ఆయన జిల్లాలో చేసిన న్యూక్లబ్ ప్రోత్సాహానికి అవార్డు రావడం చాలా ఆనందదాయకమని ఆయనను కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి క్లబ్ సేవా కార్యక్రమాలకు రూ.5వేలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆరినడనేటర్ యు.శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాద్, నూకల వాసు, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవరినత, కొల్లా రాంబాబు, దొడ్డా జగన్, ఏపూరి రాజారావు, గద్దె నీరజ, చింతోజు సీత, కన్యదారి హనుమాయమ్మ, తదితరులు పాల్గొని పెరుమాళ్ళ కృష్ణమూర్తిని అభినందించారు.




## సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### -నేడు బిఆర్ఎస్ పార్టీ సమావేశం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 22*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా పార్టీ కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశానుసారం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత గ్రామ కమిటిలపైనే ఉందన్నారు. గత 9 సంవత్సరాల పరిపాలనలో గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులు బిఆర్ఎస్ ప్రబుత్వం ప్రత్యక్షంగా ఆ పనులు పూర్తి చేసి చూపినట్లు చెప్పారు. ఉచిత విద్యుత్ నిరాటంకంగా రైతులకు అందివ్వడంతోపాటు రైతుబంధు, ఆసరా పెన్షన్లు, అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా కళ్యాణ లక్ష్మీ పథకాలను అందజేసిన ఘనత బిఆర్ఎస్‌దేనన్నారు. నేడు ప్రతి కుటుంబంలో ప్రభుత్వానికి సంబందించి ఏదో ఒక సంక్షేమ పథకం పొందినవారే మనకు ప్రత్యక్షంగా కనబడతారన్నారు. 3వసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడంతోపాటు వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్‌ను భారీ మెజార్టితో గెలిపించాల్సిన బాద్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి ఇస్లావత బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్‌కు అవార్డుల పంట




*వైరా,జులై22,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్‌కు డిస్ట్రిక్ట్ అవార్డులు ఫంక్షన్‌లో నూతన బెస్ట్ క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ శ్రీధర్‌గౌడ్‌కి అందించారు. విజన్, డయాబెటిక్, హంగర్ రిలీఫ్, ఎన్విరాన్మెంటల్ తదితర విభాగాలకు అవార్డులను గవర్నర్ తీగల మోహన్‌రావు అందించారు. క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్‌గా పిడిజి లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణకి ప్రత్యక అవార్డులను అందుకున్నారు. క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్‌లను డాక్టర్ మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఎఫ్‌డబ్ల్యూసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, డిసి కొమ్మినేని శివప్రసాద్, క్లబ్ ప్రెసిడెంట్ వుంద్రు వరలక్ష్మి, కట్టా శేఖర్‌బాబు, యనమద్ది శ్రీను, ఉయ్యూరి రామకృష్ణ, గోపి అభినందించారు.

## ఇండ్ల స్థలాల లబ్దిదారుల ఎంపిక

*గార్ల, జులై22 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయితీ పరిధి పూమ్యతండా గ్రామంలో ఇండ్ల స్థలాల పంపిణికి 40మంది లబ్దిదారులను గుర్తించినట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ జె.వీరన్న తెలిపారు. శనివారం పూమ్యతండా గ్రామంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అద్యక్షతన నిర్వహించిన రెవిన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడుతు ఇండ్లు లేని నిరుపేదలకు రాష్ట్రప్రభుత్వం ఇటివల ఇండ్ల స్థలాల పంపిణి చేస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామసభ నిర్వహించి 40మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ




## పొంగులేటికి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

*సత్తుపల్లి,జూలై 22, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రచార కో- కన్వీనర్ మరియు రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పధవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లికి శనివారం రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పొంగలేటి శ్రీనివాసరెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి



సంభాని చంద్రశేఖర్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పట్టణంలో భారీ మోటార్ సైకిళ్లు మరియు కార్ల ర్యాలీతో కాంగ్రెస్ జెండాలు చేబూని జై కాంగ్రెస్ ... జై శ్రీనన్న అంటూ నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా సిద్దారం రోడ్డు లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలు వద్ద ఏర్పాటు చేసిన సభ వేధిక వద్దకు



వచ్చారు. సాయంత్రం 4. గం. బయలుదేరిన ఈ ర్యాలీ ఓ వైపు వర్షం పడుతున్నప్పటికీ కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు సైతం వర్షాన్ని లెక్క చేయకుండా ద్విచక్రవాహనాలపై చురుకుగా పాల్గొన్నారు. ర్యాలీలో ఓపెన్ టాప్ వాహనంపై మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డీసీసీబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కొండూరు సుధాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, తదితరులు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీకి ముందు మహిళలు కోలాట నృత్యాలతో, బాణా సంచా, మేళ తాళాలతో పొంగులేటికి స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మావతిజ్యోతి రవీంధర్‌రెడ్డి, ఎంపిటీసీ ఇర్ప కృష్ణారావు, కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, టెక్స్‌మో కృష్ణారెడ్డి,గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కొండూరు క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి :**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయంగా దీనిని ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు కొండూరు సుదాకర్ తెలిపారు. ఈ కార్యాలయం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు నిలయంగా భవిష్యత్ కార్యచరణలకు ఉపయోగపడనుందని ఆయన తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్ధులకు అవగాహన సదస్సు

*పెనుబల్లి, జులై 22, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామంలోని కస్తూర్భా పాఠశాలలో శనివారం ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ ఉప సంహరణ, ఎన్నికల ప్రచారం, పోలింగ్ స్లిప్పుల పంపిణి, ఎన్నికల్లో ఎన్నికల అధికారుల నియామకం, ఏజెంట్ల నియామకంపై విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో 8 మంది అభ్యర్థులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి. మోక్షిత ఎస్పిఎల్‌గా ఎన్నికయ్యారు. పాఠశాల ప్రత్యేక అధికారి సిహెచ్. వెంకట రమణ, ఇంఛార్జి దీపిక, సోషల్ టీచర్ డి. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపై అవగాహన

*తల్లాడ, జులై 22, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రామానుజవరం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ శనివారం టిబి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిబి వ్యాధి నిర్మూలన సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చాన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబి ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ సురేష్, ఆశా కార్యకర్త సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం

*- ప్రజా కోర్టులో కేసీఆర్‌కు శిక్ష పడక తప్పదు -ఇంకా మీ పాలన 60 రోజులు మాత్రమే -సత్తుపల్లి నియోజకవర్గ సభలో పొంగులేటి*

*సత్తుపల్లి, జూలై 22, ప్రభాతవార్త:*

ఏఐసీసీ అభినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ మాటలు నమ్మి తెలంగాణ ఇస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం నిలువునా దోచుకుంటుందని కల్వకుంట్ల కుటుంబానికి రానున్న కాలంలో ప్రజా కోర్టులో శిక్షపడక తప్పదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్, ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ మెంబర్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్వంకుట్ల కుటుంబాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత తొలిసారిగా సత్తుపల్లికి వచ్చిన పొంగులేటికి కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యక్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో ర్యాలీ అనంతరం లక్ష్మీ ప్రసన్న పంక్షన్‌హాలులో పార్టీ జిల్లా అధ్యక్షులు పి. దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరైన పొంగులేటి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కేసీఆర్ మాటలు నమ్మి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ మొన్న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌కు అమె కుమారుడు రాహుల్ గాంధీ సభను ఆటంకం కల్పించేలా కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలు పన్నాడని ఇలాంటి విశ్వాస ఘాతకుడి పాలన ఇంకా 60 రోజులు ఉందని అన్నారు. కేసీఆర్ తాను ఉధ్యమాలు చేస్తే తెలంగాణ వచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, సోనియమ్మ ఆనాడు తెలంగాణ సాధన కోసం వేలాది మంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకుంటుంటే ఆమె చెలించి పోయి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, మంచి హృదయంతో ఇచ్చిన ఈ రాష్ట్రాన్ని సీఎం



కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు నియంతలా పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని 60 రోజులలో పాలన అంతమై ప్రజా కోర్టులో శిక్షకు గురికాక తప్పదిన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో 103 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలికి టికెట్టు ఇస్తానని అన్న కేసీఆర్ నేడు ఆ సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచనలో పడ్డారని గద్వేల్ నుండి మళ్లీ కేసీఆర్ అక్కడి నుండే పోటీ చేయాలని వేరే కామారెడ్డి నుండి పోటీ చేయాలనే ఆలోచన ఆయనకు ఎందుకు వచ్చిందో కేసీఆర్ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

కాంగ్రెస్ పరిపాలనలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ తదితర ఎన్నో ప్రాజెక్టులు కాంగ్రెస్ పాలనలోనే కట్టిన ప్రాజెక్టులు తప్ప నేడు కేసీఆర్ చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. 2014 ముందు కేసీఆర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది నేడు కల్వకుంట్ల కుటుంబం ఎన్ని కోట్లు సంపాదించిందో ప్రజలు గమనిస్తున్నారని రాష్ట్రాన్ని కొల్లగొట్టి దోచుకుంటున్న ఈ కుటుంబానికి ప్రజలు త్వరలో బుద్ది చెప్పే రోజు వస్తుందని, మీరు చేసిన దందాలు మీ నోటితోనే నడి రోడ్డుపై కక్కిస్తామని, కేసీఆర్ కుటుంబాన్ని నడిరోడ్డుపై నిలబెట్టాలని, కేసీఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపడమే అందరి ఆశయం ,లక్ష్యం ఒక్కటే అని అన్నారు.

**సండ్రకు సవాల్ :**

గతంలో తాను బీజేపీలోనూ, కాంగ్రెస్‌లోను ఇతర పార్టీలో చేరుతున్నానని తనకు జెండా, ఎజెండా

అంటూ ఏదీ లేదని, ఎమ్మెల్యే సండ్ర తనను కించ పరిచే విధంగా మాట్లాడారని ఇప్పుడు మా జెండా, ఎజెండా ఒక్కటే.

ఇప్పుడు సండ్రను ఓడించడమే మా జెండా ఎజెండా. మీ ఆర్థిక పరిస్థితి అంతా ప్రజలు గమనిస్తున్నారు. మీరు తల్లక్రిందులుగా

తపస్సు చేసినా నిన్ను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, ప్రజల తీర్పుకు ఎంతంటి మొనగాడైన తలవంచాల్సిందేనని సండ్రకు పొంగులేటి సవాల్ చేశారు. కాంగ్రెస్‌లో గ్రూప్‌లు ఉన్నాయని, ఏదో ఒక గ్రూప్ తనకు సహకరిస్తుందని, సండ్ర వెంకట వీరయ్య పగటి కలలు కంటున్నారని, తాము ఏ వ్యక్తికి ఇచ్చినా అన్ని గ్రూప్‌లు కలిసి గెలుపు కోసం పని చేస్తామని ఈ సందర్భంగా పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటిని అదిష్టానం గుర్తించి ఎన్నికల ప్రచార కో కన్వీనర్‌గా పధవి ఇవ్వడడాన్ని సంతోషిస్తున్నామని మాజీ మంత్రి సంభాని అన్నారు. భవిష్యత్‌లో జరగనున్న ఎన్నికలలో శ్రీనివాస్‌రెడ్డికి అండదండగా ఉంటూ సహకరిస్తామని అన్నారు. పట్టుదల, కృషికి పేరు గాంచిన అరుదైన వ్యక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు కాంగ్రెస్ గెలిపించుకొని సోనియా గాంధీకి బహుమతిగా ఇస్తామని ఈ సందర్భంగా డిసిసీసీబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. సత్తుపల్లి నుండే ఎన్నికల సంబరం ప్రారంభమైట్లుగా జనసందోహాన్ని బట్టి కనిపిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతా రాయ్, ఉడతనేని అప్పారావు,వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ సమావేశం అనంతరం పొంగులేటి సమక్షంలో కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మావతి జ్యోతి, తోట సుజలారాణి, దూదిపాల రాంబాబు, కిష్టారం సర్పంచ్ రేణుకా ఈశ్వర్, ఎంపిటీసీ ఇర్ప కృష్ణారావు, ఉడతనేని అప్పారావు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, కార్యక్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో పైరవీకార్లదే పెత్తనం

### దళిత సర్పంచి భర్త కృష్ణ



**తిరుమలాయపాలెం, జూలై 22, ప్రభాతవార్త :**

పోలీస్ స్టేషన్‌లో అమాయకులకు న్యాయం జరగట్లేదని రక్షణ కావాలని కోరితే రక్షకులే పిర్యాదు ఇచ్చిన వారిని ఇబ్బందులు పెడుతున్నారని కొక్కిరేణి గ్రామ సర్పంచ్ గంట నిర్మల, భర్త కృష్ణ ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొక్కిరేణి గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ వ్యవహారంలో వారిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సహాకారం కోరగా ఎస్సై శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తిస్తూ మీరెందుకు వచ్చారు...? మీకేం అవసరం...? స్టేషన్‌కి మీరు రావద్దని తమను కించపరుస్తూ బయటికి వెళ్ళమన్నారని వివరించారు. గతంలో కూడా ఎస్సై శ్రీనివాస్ ఇదే విధంగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎస్సైని మార్చాలని వారు డిమాండ్ చేశారు. స్టేషన్‌లో ఇన్‌చార్జ్‌గా ఉన్న ఏఎస్ఐ రాఘవయ్య ఆగడాలకు కూడా అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని ఆరోపించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు ఇచ్చినప్పుడు కనీసం రశీదులు కూడా ఇవ్వకపోగా పత్రికా విలేకరులు అడిగితే మాకు ఫిర్యాదులు ఇవ్వలేదని వారికి సమాధానం చెప్తున్నారని వివరించారు. కానీ ఒక్కొక్కసారి తెల్లవారే సరికి కేసు నమోదు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది. పోలీస్ స్టేషన్‌లో కొందరు సిబ్బంది పనితీరు ప్రవర్తన పట్ల ప్రజలు చీదరించుకుంటారని తెలిపారు. గతంలో ఉన్న ఎస్సైలు ప్రతి గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించే వారు ప్రస్తుత ఎస్సై గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించకపోవడం వల్ల ఘర్షణలు దొంగతనాలు జరుగుతున్నాయని, యువత మద్యానికి, గంజాయికి , నాటుసారా , అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా పట్టించుకోవట్లేదన్నారు.

## మణిపూర్ దుర్మార్గానికి ప్రధాన మంత్రిదే బాధ్యత



**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

మహిళను నగ్నంగా ఊరేగించి ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరాతకం, అనాగరికతకు బీజేపీ ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాలలే బాధ్యత వహించాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్ డిమాండ్ చేవారు.మణిపూర్ ఘటనకు నిరసనగా కామేపల్లి లో పివైఎల్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు .మెజార్టీ మేటి వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడానికే బీజేపీ పథకం ప్రకారమే వంద రోజులుగా ఈ అల్లర్లకు పూనుకు న్నదన్నారు.

## ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు.కామేపలిన మండలం ముచ్చర్ల గ్రామంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలలో పిచ్చి మొక్కల నివారణకు మందును శనివారం పిచికారి చేయించారు ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.స్దానికులు అందరూ పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి పిచ్చి మొక్కలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పిచ్చి మొక్కల కారణంగా దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.వీలైనంత మేరకు పచ్చదనం పరిశుభ్రతకు ప్రజలందరూ భాగస్వామ్యం వహించాలని కోరారు.పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి అవతారం ఎత్తిన సర్పంచ్ సుధాకర్



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

ఎవ్వరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తనకు తానే స్వచ్ఛందంగా గ్రామంలోని చెత్తా చెదారంను తొలగించే పారిశుద్ధ్య కార్మికుడుగా అవతార ం ఎత్తాడు మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్. గత 17 రోజులుగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండటంతో గ్రామం లో చెత్తాచెదారం బాగా పేరుకుపోయి దుర్గందమయంగా మారింది. దీంతో స్పందించిన గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్ తాను ఉన్నత చదువులు చదివాననే విషయాన్ని ప్రక్కకు పెట్టి తనను గెలిపించిన గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారంను తొలగించే పనులలో శనివారం నిమగ్నమైనాడు. గ్రామ ప్రజల కోసం సర్పంచ్ భూక్య సుధాకర్ చేస్తున్న కృషిని చూసిన పలువురు ప్రముఖులు, అధికారులు, గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## డిసిసిబి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్‌గా శివరామకృష్ణ బాధ్యతలు



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

డిసిసిబి బ్యాంక్ నేలకొండపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ గోపిరెడ్డి మధిర బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. డిసిసిబి మధిర బ్యాంక్ బ్రాంచ్ అసిస్టెంట్‌మేనేజర్‌గా పనిచేస్తున్న శివరామకృష్ణ బదిలీ పై ఇక్కడికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శనివారం నేలకొండపల్లి బ్రాంచ్ నందు వారిరువురికి మండలంలోని వివిద గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ ఇందు, వివిద పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య, వందనపు నాగేశ్వరరావు, పగిడిపత్తి శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణమూర్తి, గూడవల్లి రామబ్రహ్మం, సిఇవోలు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అమలు చేయాలి

**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతను ప్రభుత్వాలు అమలు చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ,ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి వంగూరు ఆనందరావు మాదిగ డిమాండ్ చేశారు.మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అత్యవసర సంయుక్త కమిటీల సమావేశం కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో పాటిబండ్ల ప్రసాద్ మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.వంగూరు ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈనెల 24వ,తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సదస్సును ఇల్లందు పట్టణంలో అయిత వారి కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సదస్సుకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోనే అన్ని మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ అనుబంధ సంఘాల కమిటీల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్యంగాకి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని అన్నారు.ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలు కోరుతూ లక్షల మందితో నిర్వహించే బహిరంగ సభ విజయవంతానికై సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మందుల ప్రభాకర్ మాదిగ,పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ,మామిడాల మోహన్‌రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

నేలకొండపలి ్ల గ్రామం నందు గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణంకు గాను శనివారం టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు స్వచ్ఛందంగా రూ.లక్ష విరాళంను ఆదేవాలయం కమిటీ సభ్యులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం కమిటీ సభ్యులు కాసాని సత్యనారాయణ, కాసాని లింగయ్య, బోయినపల్లి శ్రీను, జెర్రిపోతుల అంజనీ, మేకపోతుల సురేష్, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

భైరవునిపలి ్ల గ్రామం నందు శనివారం మాదిగల చేపల కుంటల అభివృద్ధి సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం వేడుకగా జరిగింది. ఈ కమిటీ నూతన అధ్యక్షుడుగా పెద్దపాక రామదాసు, ప్రధాన కార్యదర్శిగా పెద్దపాక వెంకటేశ్వర్లు, ఇతర పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరిపించారు.సంఘంకు చెందిన పలువురు ముఖ్యులకు శాలువాలు కప్పి సన్మానించి మెమెంటోలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, ఎమ్మెస్పీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ, మాదిగల చేపల కుంటల అభివృద్ది సంఘం మాజీ అధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు కంచర్ల వెంకటేశ్వర్లు, పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక రాంబాబు, పెద్దపాక మైసయ్య, వేముల జకరయ్య, పెద్దపాక మదార్, మాతంగి నారాయణ, మాతంగి మదార్, మాతంగి రాజా, పెద్దపాక నారాయణ, గోపి పుల్లమ్మ, ఊటుకూరి మరియమ్మ, సరోజన పుల్లమ్మ పాల్గొన్నారు.

## ఆవుల అమ్మిరెడ్డి ఫౌండేషన్ వారి స్కాలర్షిప్ పంపిణీ

**ముదిగొండ, జూలై 22, ప్రభాతవార్త :**

ప్రతిభ కలిగిన ప్రతి పేద విద్యార్థికి చదువు హార్థిక భారం కాకూడదని ప్రధాన ఉద్దేశ్యంతోనే ఆవుల అమ్మిరెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆవుల భాస్కర్‌రెడ్డి (రిటైర్డ్ ఐఆర్ఎస్) అన్నారు. ప్రతి సంవత్సరం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మొదటి స్దానంలో నిలిచినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ఫౌండేషన్ తరుపున రూ. 10వేలను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని, దానిలోని భాగంగా శనివారం (2020-21, 200122, 202223) విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు రూ. 5,65,000విలువ గల స్కాలర్షిప్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శిక్షణ ఐపీఎస్ అధికారి అవినాష్, ఏసీపి బస్వారెడ్డి, చైర్మన్ ఆవుల భాస్కర్‌రెడ్డిల చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాణాపురం ప్రధాన ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు ఇవ్వడం మా కర్తవ్యం

**-సెప్టెంబర్ 23 వరకు ప్రతిరోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది**

**-కేవలం 15 రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్**

**-ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్‌లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత నేను తీసుకున్నానని, 10 వేల మంది లైసెన్స్ లేకుండా ఉన్నారన్న అంచనా మేరకు వారందరికీ లైసెన్స్ ఇవ్వడానికి పువ్వాడ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతం కొనసాగుతున్న ఉచిత లైసెన్సులో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి శనివారం లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) ధృవ పత్రాలను శనివారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా పత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం డ్రైవర్ లైసెన్స్ లేకుండా ఉన్నారని ఒక సర్వే ప్రకారం తెలుసుకున్నామని, వారందరికీ లైసెన్స్ ఇప్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నామని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగడం చాలా సంతృప్తిగా ఉందని, ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే దాదాపు 2 వేల మందికి లైసెన్స్ ఇవ్వాగలగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్డీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎంవీఐ వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, ఆర్‌జేసీ కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోభారాని, సైదారావు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశాలు**





ఖమ్మం, జూలై 22, ప్రభాతవార్త ః

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పంచుకున్న వారికి జీవో 58, 59 ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్ల కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. ఐడీఓసీలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జీవో నెం. 58,59 ధరఖాస్తుల పరిష్కారం పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం కటాఫ్ తేదీని 2జూన్, 2020గా పొడిగించినందున 2వ విడత ధరఖాస్తుల స్వీకరణ జరిపినట్లు ఆయన తెలిపారు. జీవో 59క్రింద 2వ విడత ధరఖాస్తులకు డిమాండ జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. డిమాండ్ జారీ సమయంలో దరఖాస్తు దారులు ఎంత చెల్లించాల్సి ఉంది. ఎప్పటిలోగా చెల్లించాలనే దానిపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. మిగులు జీవో 58 పరిష్కారం ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాస్ అభినవ్, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ప్రత్యేక అదికారులు, తహాశీల్దార్లు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలోకి జాలర్లను వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

**- పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలి**

**- మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా శుభ్రంచేయాలి**

**- మణుగూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



మణుగూరు, ప్రభాతవార్త, జూలై22:

గోదావరి వరద ఉధృతి కొనసాగుతున్నందున జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. ఆమె శనివారం మణుగూరు మండలంలోని కొండాయిగూడెం వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గోదావరి వరద ఉధృతి కొనసాగుతున్నందున పడవల్లో ప్రయాణించడం, జాలర్లను చేపల వేటకు వెళ్లకుండా నిషేధించినట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్‌శాఖల అధికారులు జాలర్లను చేపలవేటకు వెళ్లకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం ఈ సీజన్‌లో గోదావరి 72.3అడుగులు వచ్చిన సందర్భంలో ముంపుకు గురైన గ్రామాలు, అలాగే రాకపోకల నియంత్రణకు నీటమునిగిన రహదారులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. వరదలు, వర్షాల వలన మురుగు కాల్వల్లో నీటి నిల్వ లేకుండా, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయాలని పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మురుగునీటి నిల్వ ఉండకుండా నీరు సాఫీగా వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వలన నీటి నిల్వతో దోమల వ్యాప్తి జరుగుతుందని, తద్వారా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నట్లు, దోమల వ్యాప్తి నివారణకు మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేయడంతో పాటు ఫాగింగ్ చేయాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పూల కుండీలు, వినియోగించని వాహన టైర్లలో చేరిన నీటి నిల్వ, పూలమొక్కల పొదల్లో నీరు నిలిచి ఉండడం వలన దోమల వ్యాప్తి జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు వారంలో 2రోజులు మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించుకొని పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా కాచిచల్లార్చిన నీటినే తాగాలని, నిల్వ ఉన్న ఆహారపదార్థాలు తినవద్దని, వర్షంలో తడవకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. జ్వరం వస్తే జాప్యం చేయకుండా తక్షణమే వైద్యసేవలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక అల బూర్గంపాడు నుంచి ఇరవెండి మీదుగా అశ్వాపురం, మణుగూరు గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, తహశీల్దార్ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# సీతమ్మసాగర్‌ను సందర్శించిన మల్టీజోన్ ఐజిపి

అశ్వాపురం, జులై22, ప్రభాతవార్త.

మల్టీజోన్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం మండలంలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెం వద్ద రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బహుళార్ధ సాదక ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు ద్వారా కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆయన అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్‌ను రికార్డులను పరిశీలించారు. గోదావరి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణ నష్టం వాటిల్లకుండా పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు. ఈ కార ్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్, మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు, అశ్వాపురం సీఐ రవీందర్, ఎస్సై జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 37 మంది ఎస్సైలకు బదిలీలు

కొత్తగూడెం క్రైం, జూలై 22 – ప్రభాతవార్త:




జిల్లాలో పనిచేస్తున్న 37 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు ఎస్సై1 గా ఉన్న రాజ్‌కుమార్‌ను బూర్గంపాడుకు, బూర్గం పాడు ఎస్సై సంతోష్‌ను లక్ష్మీదేవిపల్లికి, పాల్వంచ ఎస్సై నరేష్‌ను కొత్తగూడెం ట్రాఫిక్‌కు, పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్‌ను భద్రాచలం ట్రాఫిక్‌కు, పాల్వంచ టౌన్2 ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను చుంచుపల్లి పీఎస్‌కు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్‌ను కొత్తగఊడెం సీసీఎస్‌కు బదిలీ చేశారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై కే.సుమన్‌ను కొత్తగూడెం సీసీఎస్‌కు, కొత్తగూడెం వీఆర్ ఎస్.శ్రీనును మణుగూరుకు, బూర్గంపాడు పీఎస్‌లో ఉన్న బి.శ్రీనివాస్‌ను కొత్తగూడెం వన్‌టౌన్‌కు, సుజాతనగర్ ఎస్సై తిరుపతిరావును అశ్వారావుపేట ఎస్సై2గా, మణుగూరులో పనిచేసునతన్న పురుషోత్తంను జూలూరుపాడుకు, ఏఎన్ఎస్ కొత్తగూడెంలో ఉన్న పి.శ్రీకాంత్‌ను అశ్వారావుపేటకు, అశ్వారావుపేట ఎస్సై రాజేష్‌కుమార్‌ను మణుగూరు ఎస్సై2గా బదిలీ చేశారు. దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్‌ను దమ్మపేటకు, ట్రాఫిక్ ఎస్సై నాగ బిక్షంను బూర్గంపాడు ఎస్సై2గా, మణుగూరులో ఉన్న కార్తీక్‌ను పాల్వం రూరల్‌గా, కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైన నర్సిరెడ్డిని దుమ్ముగూడెం ఎస్సై1గా, జూలూరుపాడు ఎస్సై గణేష్‌ను భద్రాచలం సీసీఎస్‌లో, కరకగూడెం ఎస్సై జీవన్‌రాజును కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై1గా బదిలీ చేశారు. కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై సోమేశ్వర్‌ను సుజాతనగర్ ఎస్సైగా, కొమరారం ఎస్సై శివరామకృష్ణను అశ్వారావుపేట ఎస్సై2గా, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై పీవీఎన్ రావును భద్రాచలం ఎస్సై2గా, చంద్రుగొండ ఎస్సై జి.విజయలక్ష్మిని ఇల్లెందు ఎస్సై2గా, వీఆర్ కొత్తగూడెం విజయకుమారిని కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సైగా నియమించారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై విజయను భద్రాచలం టౌన్ ఎస్సైగా, భద్రాచలం టౌన్ ఎస్సై శ్రావణనకుమార్‌ను కొత్తగూడెం వీఆర్‌కు, కొత్తగూడెంలో ఉన్న రాజారాంను కరకగూడెంకు, భద్రాద్రి కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న శ్రీనివాసరావును కొత్తగూడెం పీసీఆర్‌కు, వీఆర్ కొత్తగూడెంలో ఉన్న శ్రీనివాసరావును కొత్తగూడెం పీసీఆర్‌కు, కొత్తగూడెం మాచినేని రవిని చంద్రుగొండ ఎస్సైగా, బానాల రామును పాల్వంచ ఎస్సైగా, గంజి స్వప్నను వేకెన్సీలో ఉంచారు. గిరిధర్‌రెడ్డిని కొమరారం ఎస్సైగా, సోమ సతీష్‌కుమార్‌ను ఇల్లెందు ఎస్సైగా, రాఘవయ్యను పాల్వంచ ఎస్సై2గా, ఇల్లెందు ఎస్సై చంద్రశేఖర్‌ను కొత్తగూడెం సీసీఎస్‌కు, అశ్వారావుపేట ఎస్సై2 రఫీని కొత్తగూడెం సీసీఎస్‌కు బదిలీ చేశారు.